


VARTHAA SAKSHAMU
RNI.Title Code: APTEL/25/A5153

# వార్త సాక్ష్యం

తెలుగు దిన పత్రిక

Editor : SAGINALA RAVI KUMAR

హైదరాబాద్, విజయవాడ సంపుటి : 01 సంచిక : 68 శుక్రవారం 7 ఆగష్టు 2026 పేజీలు : 8 వెల : 2/-

## విద్యార్థులతో రాహుల్ గాంధీ సభకు అనుమతి రద్దు..

- ప్రయాగ్‌రాజ్‌లో రాజకీయ వివాదం
- వర్షాలు, భద్రత కారణమని వివరణ
- బీజేపీ పై కాంగ్రెస్ ఆరోపణలు
- భయపడే అనుమతులివ్వడం లేదని వ్యాఖ్య



2

## హిరోషిమా విధ్వంసానికి 81 ఏళ్లు..

### అణు ప్రమాదాల పై ప్రపంచానికి జపాన్ వార్నింగ్

- అణ్వాయుధాల వల్ల జరిగే విధ్వంసాన్ని తక్కువ చేయొద్దని హిరోషిమా మేయర్ హెచ్చరిక
- శాంతియుత ప్రపంచం కోసం అణ్వాయుధ నిర్మూలనకు కృషి చేయాలని పిలుపు
- జపాన్ అణు విధానాన్ని మార్చాలన్న ప్రభుత్వ ఆలోచనల పై పెరుగుతున్న వ్యతిరేకత

2



## తెలంగాణలో కొత్త రేషన్ కార్డులు..

# ఆగస్టు 15న పంపిణీ

- సంగారెడ్డిలో లాంఛనంగా ప్రారంభించనున్న ముఖ్యమంత్రి
- అన్ని నియోజకవర్గాల్లో ఏకకాలంలో పంపిణీ కార్యక్రమం
- డెబిట్ కార్డు సైజులో బార్‌కోడ్‌తో రానున్న కొత్త కార్డులు

తెలంగాణ రాష్ట్రంలోని అర్హులైన కుటుంబాలకు ప్రభుత్వం తీపి కబురు అందించింది. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని ఆగస్టు 15న కొత్త రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని అధికారికంగా ప్రారంభించనుంది.



2

## చేనేతలకు సీఎం చంద్రబాబు కానుక..

### ఒక్కో కుటుంబానికి రూ.25 వేల సాయం



2

- 'నేతన్న సేవలో' పథకం కింద ప్రతి చేనేత కుటుంబానికి రూ.25 వేల సాయం
- చేనేత దినోత్సవం సందర్భంగా చీరాలలో సీఎం చేతుల మీదుగా పథకం ప్రారంభం
- రాష్ట్రవ్యాప్తంగా 71,536 కుటుంబాలకు రూ.179 కోట్ల ప్రయోజనం
- ఉచిత విద్యుత్, 50 ఏళ్లకే పింఛన్లతో పాటు పలు సంక్షేమ పథకాల అమలు
- చీరాల పర్యటనలో నేతన్నలతో ముఖాముఖి భేటీ కానున్న సీఎం చంద్రబాబు

## ఇంటింటికీ తెలుగుదేశం కార్యక్రమం 11వ రోజూ విజయవంతం



2

- 11 రోజుల్లో 30.38 లక్షల ఇళ్లను సందర్శించిన టీడీపీ శ్రేణులు
- నేడు అత్యధిక ఇళ్లను 3.40 లక్షల ఇళ్లను సందర్శించిన టీడీపీ నేతలు, కార్యకర్తలు
- కూటమి ప్రభుత్వ రెండేళ్ల పాలనా విజయాలను ప్రతి ఇంటికీ వివరిస్తున్న పార్టీ శ్రేణులు

## సహచర ట్రైనీ ఆఫీసర్ పై లైంగిక వేధింపుల కేసులో ఉదయ్ కృష్ణ రెడ్డి అరెస్ట్

సహచర ట్రైనీ ఐపీఎస్ అధికారిణిపై లైంగిక వేధింపులకు పాల్పడిన కేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్న ట్రైనీ ఐపీఎస్ ఎం. ఉదయ్ కృష్ణ రెడ్డిని నేడు హైదరాబాద్ పోలీసుల ఉమెన్ సేఫ్టీ వింగ్ అధికారులు కస్టడీలోకి తీసుకున్నారు. రెండు రోజుల పాటు విచారించేందుకు కోర్టు అనుమతి ఇవ్వడంతో చంచల్‌గూడ సెంట్రల్ జైలులో ఉన్న అతడిని అదుపులోకి తీసుకుని అత్తాపూర్ పోలీస్ స్టేషన్‌కు తరలించారు.



2

## రేవంత్ రెడ్డి ఒక్కసారి కూడా 'జై తెలంగాణ' అనలేదు

- తెలంగాణ ఉద్యమంలో పాల్గొనని వ్యక్తి ముఖ్యమంత్రిగా ఉన్నారన్న హరీశ్
- కేసీఆర్ పోరాటం, జయశంకర్ సార్ ఆరాటం వల్లే తెలంగాణ వచ్చిందని వ్యాఖ్య
- గోదావరి జలాల హక్కుల పరిరక్షణలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని మండిపాటు

2



VARTHAA SAKSHAMU RNI Title Code: APTEL/25/A5153
వార్త సాక్ష్యం తెలుగు దిన పత్రిక
Editor : SAGINALA RAVI KUMAR
శుక్రవారం 7 ఆగష్టు 2026

## విద్యార్థులతో రాహుల్ గాంధీ సభకు అనుమతి రద్దు..

ఉత్తరప్రదేశ్‌లో కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ విద్యార్థులతో నిర్వహించనున్న 'ఛాత్రోన్ కీ గూంజ్' కార్యక్రమం చుట్టూ రాజకీయ వివాదం చెలరేగింది. ఆగస్టు 8న ప్రయాగ్‌రాజ్‌లోని కేపీ గ్రౌండ్‌లో జరగాల్సిన సభకు ఇచ్చిన అనుమతిని చివరి నిమిషంలో రద్దు చేయడంతో కాంగ్రెస్ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసింది. కేపీ గ్రౌండ్ నిర్వహణ బాధ్యతలు చూసే కాయస్థ పాఠశాల ట్రస్ట్.. భారీ వర్షాలు, భద్రతా పరిస్థితులు, కోర్టు ఆదేశాల కారణంగానే అనుమతి వెనక్కి తీసుకున్నట్లు ప్రకటించింది. అయితే ఇది బీజేపీ ప్రభుత్వ ఒత్తిడితో తీసుకున్న నిర్ణయమేనని కాంగ్రెస్ ఆరోపించింది. విద్యార్థులతో రాహుల్ గాంధీ మాట్లాడకుండా అడ్డుకునే ప్రయత్నం జరుగుతోందని యూపీ కాంగ్రెస్ అధ్యక్షుడు అజయ్ రాయ్ విమర్శించారు. కోటా, డెహ్రాడూన్ తర్వాత ఇప్పుడు ప్రయాగ్‌రాజ్‌లోనూ ఇదే తరహా పరిస్థితి నెలకొందని అన్నారు. ఎలాంటి అడ్డంకులు వచ్చినా కార్యక్రమాన్ని నిర్వహిస్తామని స్పష్టం చేశారు. విద్యార్థులు, పోటీ పరీక్షల అభ్యర్థులు పెద్ద సంఖ్యలో హాజరుకావాలని పిలుపునిచ్చారు. ఈ వ్యవహారంపై ప్రియాంక గాంధీ కూడా స్పందించారు. "ఎందుకు భయపడుతున్నారో అర్థం కావడం లేదు" అని వ్యాఖ్యానించారు. సమాజ్‌వాదీ పార్టీ ఎంపీ ఇక్రా హసన్ కూడా ఈ నిర్ణయాన్ని విమర్శించారు. ప్రజాస్వామ్యంలో ఎవరికైనా ఎక్కడికైనా వెళ్లే హక్కు ఉందని, అలాంటి కార్యక్రమాలను అడ్డుకోవడం ప్రభుత్వ బలహీనతకు నిదర్శనమని అన్నారు.

## హిరోషిమా విధ్వంసానికి 81 ఏళ్లు.. అణు ప్రమాదాల పై ప్రపంచానికి జపాన్ వార్నింగ్

జపాన్‌లోని హిరోషిమా నగరం పై అమెరికా అణుబాంబు దాడి జరిగి గురువారం 81 సంవత్సరాలు పూర్తయింది. ఈ సందర్భంగా నగరంలోని పీస్ మెమోరియల్ పార్క్‌లో ప్రత్యేక స్మారక కార్యక్రమం నిర్వహించారు. ప్రపంచవ్యాప్తంగా పెరుగుతున్న ఉద్రిక్తతలు, అణు ప్రమాదాల ముప్పుపై తీవ్ర ఆందోళనల నడుమ ఈ వార్షికోత్సవం జరిగింది. బాంబు దాడిలో ప్రాణాలు కోల్పోయిన వారికి నివాళులు అర్పించారు. 1945 ఆగస్టు 6న ఉదయం 8:15 గంటలకు అణుబాంబు పేలిన కచ్చితమైన సమయానికి మౌనం పాటించి, మృతులకు శ్రద్ధాంజలి ఘటించారు. ఆ తర్వాత హిరోషిమా మేయర్ కజుమీ మట్సుయి శాంతి ప్రకటనను విడుదల చేశారు. అణ్వాయుధాల వల్ల కలిగే తీవ్ర విధ్వంసాన్ని గుర్తుచేస్తూ, బహుళపాక్షిక చర్చల ద్వారా అణ్వస్త్ర వ్యాప్తిని నిరోధించి, పూర్తి నిర్మూలనకు కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. "అణ్వాయుధాల అమానవీయతను తక్కువ అంచనా వేసి, స్వప్రయోజనాల కోసం హింసను ఆమోదిస్తే.. అది మరో హిరోషిమా లేదా నాగసాకి విధ్వంసానికి దారితీయవచ్చు" అని ఆయన హెచ్చరించారు. అణుబాంబు దాడి నుంచి బతికి బయటపడిన వారి సంఖ్య తగ్గుతున్నందున, అణ్వాయుధ రహిత ప్రపంచం కోసం యువతరం చొరవ తీసుకోవాలని కోరారు. 1945లో హిరోషిమాపై జరిగిన దాడిలో ఆ ఏడాది చివరి నాటికి సుమారు 1,40,000 మంది మరణించారు. ఆ తర్వాత మూడు రోజులకు నాగసాకి నగరంపై మరో అణుబాంబును అమెరికా ప్రయోగించింది. ప్రపంచంలో అణు దాడులకు గురైన ఏకైక దేశంగా జపాన్ అప్పటి నుంచి మూడు అణు వ్యతిరేక సూత్రాలను (అణ్వాయుధాలను కలిగి ఉండరాదు, ఉత్పత్తి చేయరాదు, దేశంలోకి అనుమతించరాదు) పాటిస్తోంది. అయితే, షిన్హువా వార్తా సంస్థ కథనం ప్రకారం ఇటీవలి కాలంలో ప్రధాని సనే టకాయిచి నేతృత్వంలోని అధికార పక్షంలో ఈ సూత్రాలను సవరించాలనే డిమాండ్లు పెరుగుతున్నాయి. ముఖ్యంగా జపాన్ భూభాగంలోకి అణ్వాయుధాలను అనుమతించేలా నిబంధనను మార్చాలని ప్రభుత్వం యోచిస్తున్నట్లు వార్తలు రావడం తీవ్ర ఆందోళన కలిగిస్తోంది. ప్రభుత్వ ఈ ఆలోచనను వ్యతిరేకిస్తూ దేశంలోని 36 ప్రిఫెక్చర్‌లకు చెందిన 128 స్థానిక శాసనసభలు జపాన్ పార్లమెంట్ (డైట్)కు తమ అభిప్రాయాలను లిఖితపూర్వకంగా పంపాయి. ఈ స్థాయిలో వ్యతిరేకత రావడం ఇదే తొలిసారి.

## రేవంత్ రెడ్డి ఒక్కసారి కూడా 'జై తెలంగాణ' అనలేదు

సిద్దిపేటలో ఆచార్య జయశంకర్ జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించిన అనంతరం మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత హరీశ్ రావు కాంగ్రెస్ ప్రభుత్వం, సీఎం రేవంత్ రెడ్డి తీరుపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. సిద్దిపేట ప్రాంతంతో జయశంకర్‌కు ప్రత్యేక అనుబంధం ఉండేదని గుర్తుచేసుకున్న ఆయన... కేసీఆర్ పోరాటం, జయశంకర్ సార్ ఆరాటం వల్లే తెలంగాణ కల సాకారమైందని వ్యాఖ్యానించారు. నాడు ఉద్యమంలో ఏనాడూ పాల్గొనని వ్యక్తి ఈరోజు రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా ఉన్నారని... రేవంత్ ఒక్కసారి కూడా 'జై తెలంగాణ' అని అనలేదని విమర్శించారు. గోదావరి నదీ జలాల హక్కుల పరిరక్షణలో కాంగ్రెస్ సర్కార్ ఘోరంగా విఫలమైందని హరీశ్ రావు ఆరోపించారు. కేసీఆర్ హయాంలో 380 టీఎంసీల నీటిని హక్కుగా సాధిస్తే, కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన మూడేళ్లలో ఒక్క ప్రాజెక్టుకూ అనుమతి తీసుకురాకపోగా సాధించుకున్న అనుమతులను కూడా రద్దు చేసేలా గోదావరి రివర్ మేనేజ్‌మెంట్ బోర్డు అజెండా రూపొందుతోందని మండిపడ్డారు. దేశ చరిత్రలోనే ఎక్కడా లేని విధంగా అనుమతులు వచ్చిన ప్రాజెక్టులను పునఃసమీక్షించి రద్దు చేయాలనే అంశం అజెండాలోకి రావడం దుర్మార్గమన్నారు. ఏపీ నిర్మిస్తున్న బనకచర్ల ప్రాజెక్టుతో పాటు సమ్మక్క-సారక్క ప్రాజెక్టు 47 టీఎంసీల క్లియరెన్స్ విషయంలో రేవంత్ ప్రభుత్వం ఏపీ సర్కార్‌తో లోపాయికారీ ఒప్పందం చేసుకుందని విమర్శించారు. ప్రభుత్వం ఇప్పటికైనా కళ్లు తెరిచి జీఆర్ఎంబీ అజెండాను మార్పించాలని, లేని పక్షంలో ఆ సమావేశాన్ని తక్షణమే బహిష్కరించాలని ఆయన డిమాండ్ చేశారు.

# తెలంగాణలో కొత్త రేషన్ కార్డులు.. ఆగస్టు 15న పంపిణీ

స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని ఆగస్టు 15న కొత్త రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని అధికారికంగా ప్రారంభించనుంది. సంగారెడ్డి వేదికగా జరగనున్న రాష్ట్రస్థాయి కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ పంపిణీని లాంఛనంగా ప్రారంభించనున్నారు. ఈ కార్యక్రమం వివరాలను నీటిపారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వెల్లడించారు. ఇందుకు సంబంధించిన షెడ్యూల్‌ను ముఖ్యమంత్రి ఇప్పటికే ఆమోదించారని ఆయన తెలిపారు. ఆగస్టు 15న మధ్యాహ్నం 2 గంటల నుంచి 4 గంటల మధ్య రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 119 అసెంబ్లీ నియోజకవర్గాల్లో ఏకకాలంలో కార్డుల పంపిణీ ప్రక్రియ కొనసాగుతుంది. జిల్లా యంత్రాంగం, పౌర సరఫరాల శాఖల సమన్వయంతో రెవెన్యూ డివిజనల్ అధికారులు (ఆర్డీవోలు) ఈ పంపిణీని పర్యవేక్షిస్తారు. లబ్ధిదారుల తుది జాబితాలను సిద్ధం చేసి, పంపిణీకి పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని అధికారులకు మంత్రి ఆదేశాలు జారీ చేశారు. నూతనంగా రూపకల్పన చేసిన ఈ రేషన్ కార్డులు లామినేషన్‌తో డెబిట్ కార్డు తరహాలో సౌకర్యవంతంగా ఉంటాయి. ప్రస్తుతం అమల్లో ఉన్న కార్డుల్లా కాకుండా, వీటి పై కుటుంబ సభ్యుల ఫొటోలు, పేర్లకు బదులుగా ఒక విశిష్ట సంఖ్య, బార్‌కోడ్ మాత్రమే ఉంటాయి. ఈ బార్‌కోడ్‌ను స్కాన్ చేయడం ద్వారా లబ్ధిదారులకు సంబంధించిన పూర్తి వివరాలను ఆన్‌లైన్‌లో పొందవచ్చు. నూతనంగా అర్హత పొందిన కుటుంబాలకు సంపూర్ణ ఆహార భద్రత కల్పించడమే ఈ కార్యక్రమ ప్రధాన ఉద్దేశం.

# చేనేతలకు సీఎం చంద్రబాబు కానుక.. ఒక్కో కుటుంబానికి రూ.25 వేల సాయం

ఆంధ్రప్రదేశ్‌లో చేనేత కార్మికుల సంక్షేమానికి, వారి వృత్తిని పరిరక్షించేందుకు ప్రజా ప్రభుత్వం మరో కీలక ముందడుగు వేసింది. చేనేత కుటుంబాలను ఆర్థికంగా ఆదుకునే లక్ష్యంతో 'నేతన్న సేవలో' అనే సరికొత్త పథకానికి శ్రీకారం చుట్టింది. 12వ జాతీయ చేనేత దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆగస్టు 7వ తేదీన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు బాపట్ల జిల్లా చీరాలలో ఈ పథకాన్ని లాంఛనంగా ప్రారంభించనున్నారు. ఈ పథకం కింద రాష్ట్రంలోని అర్హులైన ప్రతి చేనేత కుటుంబానికి రూ.25,000 చొప్పున ఆర్థిక సాయం అందనుంది. దీని ద్వారా రాష్ట్రవ్యాప్తంగా 71,536 చేనేత కుటుంబాలకు మొత్తం రూ.179 కోట్లు జమ కానున్నాయి. ఎన్నికల మేనిఫెస్టోలో హామీ ఇవ్వనప్పటికీ, చేనేత వృత్తిని, దాని వారసత్వాన్ని కాపాడాలనే సంకల్పంతో ప్రభుత్వం ఈ బృహత్తర పథకాన్ని అమలు చేస్తోంది. ఈ కొత్త పథకంతో పాటు ఇప్పటికే ప్రభుత్వం చేనేత రంగానికి అనేక విధాలుగా మద్దతు అందిస్తోంది. చేనేత కుటుంబాలకు నెలకు 200 యూనిట్లు, పవర్‌లూమ్‌లకు 500 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ సరఫరా చేస్తోంది. దీనివల్ల 62,541 చేనేత కుటుంబాలు, 10,032 పవర్‌లూమ్ యూనిట్లకు ప్రయోజనం చేకూరుతోంది. ఇందుకోసం ప్రభుత్వం ఏటా రూ.150 కోట్లు వెచ్చిస్తోంది. అంతేకాకుండా, చేనేతల వృద్ధాప్య పింఛన్ వయసును 50 ఏళ్లకు తగ్గించి, రాష్ట్రవ్యాప్తంగా 85 వేల మందికి నెలకు రూ.4,000 చొప్పున పింఛన్ అందిస్తోంది. ఈ పింఛన్ల కోసం ఏటా రూ.420 కోట్లు ఖర్చు చేస్తోంది. చేనేత కార్మికులకు ప్రభుత్వం అందిస్తున్న ఈ భరోసా వారి జీవనోపాధికి అండగా నిలుస్తోంది. చేనేత రంగాన్ని మౌలికంగా బలోపేతం చేసేందుకు కూడా ప్రభుత్వం దీర్ఘకాలిక చర్యలు చేపట్టింది. రాష్ట్రంలోని 109 ప్రాథమిక చేనేత సహకార సంఘాలకు క్యాష్ క్రెడిట్ రూపంలో రూ.79 కోట్లు అందించింది. ఉప్పాడలో ప్రత్యేక మౌలిక సదుపాయాల ప్రాజెక్టు, మంగళగిరిలో హ్యాండ్లూమ్ పార్కు, రాజధాని అమరావతిలోని శాఖమూరులో చేనేత, హస్తకళల మ్యూజియం ఏర్పాటుకు కూడా ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేసింది. భవిష్యత్తులో విశాఖపట్నంలో రూ.4,200 కోట్ల భారీ పెట్టుబడితో సుస్థిర టెక్స్‌టైల్ రీసైక్లింగ్ యూనిట్ ఏర్పాటు కానుండటం ఈ రంగ అభివృద్ధికి మరింత ఊతమివ్వనుంది. ఈ పథకం ప్రారంభోత్సవం సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు రేపు చీరాలలో పర్యటించనున్నారు. ఉదయం 10:30గంటలకు తాడేపల్లిలోని క్యాంపు కార్యాలయం నుంచి బయలుదేరి, వేటపాలెం మండలం కొత్తపేటకు చేరుకుంటారు. ఉదయం 11:05 గంటలకు అక్కడ ఏర్పాటు చేసిన ప్రజావేదిక సభలో పాల్గొని ప్రసంగిస్తారు. అనంతరం మధ్యాహ్నం 1:35 గంటలకు జాండ్రపేటలో ఏర్పాటు చేసిన వర్క్‌షాప్‌లో నేతన్నలతో ముఖాముఖి నిర్వహిస్తారు.

# ఇంటింటికీ తెలుగుదేశం కార్యక్రమం 11వ రోజూ విజయవంతం

కూటమి ప్రభుత్వం రెండేళ్ల పాలనలో రాష్ట్రం సాధించిన అభివృద్ధిని, అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లేందుకు తెలుగుదేశం పార్టీ ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన 'ఇంటింటికీ తెలుగుదేశం - 2 ఏళ్ల నమ్మకం - అభివృద్ధి, సంక్షేమం" కార్యక్రమం విజయవంతంగా 11వ రోజుకు చేరుకుంది. రాష్ట్రవ్యాప్తంగా టీడీపీ నాయకులు, కార్యకర్తలు ఉత్సాహంగా పాల్గొంటూ ఈ కార్యక్రమాన్ని దిగ్విజయంగా కొనసాగిస్తున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా 11వ రోజున రాష్ట్రవ్యాప్తంగా 3.40 లక్షల గృహాలను టీడీపీ శ్రేణులు సందర్శించాయి. కార్యక్రమం ప్రారంభమైనప్పటి నుండి ఒకే రోజులో ఇంత పెద్ద సంఖ్యలో ఇళ్లను సందర్శించడం ఇదే ప్రథమం. దీంతో గత 11 రోజుల్లో మొత్తంగా 30.38 లక్షల గృహాలకు చేరుకుని, కూటమి ప్రభుత్వం రెండేళ్ల పాలనలో సాధించిన ప్రగతిని, అందిస్తున్న సంక్షేమ ఫలాలను ప్రజలకు వివరించారు. ముఖ్యంగా ఎన్నికల సమయంలో ఇచ్చిన 'సూపర్ సిక్స్' హామీల అమలు తీరును ప్రతి ఇంటికీ చేరవేశారు. 'ఇంటింటికీ తెలుగుదేశం' కార్యక్రమాన్ని పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, రాష్ట్ర మానవ వనరుల శాఖ మంత్రి నారా లోకేష్ సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగిస్తూ నిరంతరం సమీక్షిస్తున్నారు. రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న ఇంటింటి సందర్శనలు, పార్టీ శ్రేణుల పనితీరు పై ఆయన ఎప్పటికప్పుడు వివరాలు సేకరిస్తూ క్షేత్రస్థాయి పర్యవేక్షణ కొనసాగిస్తున్నారు. కార్యక్రమంలో ఉత్తమ పనితీరు కనబరుస్తున్న టీడీపీ నాయకులు, కార్యకర్తలను నారా లోకేశ్ అభినందించారు. ఇదే స్ఫూర్తితో మరింత ఉత్సాహంగా కార్యక్రమాన్ని ముందుకు తీసుకెళ్లాలని ఆయన సూచించారు. సాంకేతిక పరిజ్ఞానాన్ని సమర్థంగా వినియోగిస్తూ "ఇంటింటికీ తెలుగుదేశం" కార్యక్రమాన్ని మరింత పటిష్ఠంగా అమలు చేసేందుకు లోకేశ్ ప్రత్యేక చర్యలు చేపట్టారు.

# సహచర ట్రైనీ ఆఫీసర్ పై లైంగిక వేధింపుల కేసులో ఉదయ్ కృష్ణ రెడ్డి అరెస్ట్

సహచర ట్రైనీ ఐపీఎస్ అధికారిణిపై లైంగిక వేధింపులకు పాల్పడిన కేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్న ట్రైనీ ఐపీఎస్ ఎం. ఉదయ్ కృష్ణ రెడ్డిని నేడు హైదరాబాద్ పోలీసుల ఉమెన్ సేఫ్టీ వింగ్ అధికారులు కస్టడీలోకి తీసుకున్నారు. రెండు రోజుల పాటు విచారించేందుకు కోర్టు అనుమతి ఇవ్వడంతో చంచల్‌గూడ సెంట్రల్ జైలులో ఉన్న అతడిని అదుపులోకి తీసుకుని అత్తాపూర్ పోలీస్ స్టేషన్‌కు తరలించారు. డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ లావణ్య నాయక్ నేతృత్వంలోని బృందం ఉదయ్ కృష్ణ రెడ్డిని విచారిస్తోంది. రేపు కూడా ఈ విచారణ కొనసాగనుంది. ఈ కస్టడీ విచారణలో కేసుకి సంబంధించి మరిన్ని కీలక ఆధారాలు లభిస్తాయని పోలీసులు భావిస్తున్నారు. జులై 29న అరెస్ట్ అయిన ఉదయ్ కృష్ణ రెడ్డికి న్యాయస్థానం 14 రోజుల జ్యుడీషియల్ రిమాండ్ విధించడం తో అప్పటి నుంచి చంచల్‌గూడ జైలులో ఉంటున్నాడు. హైదరాబాద్‌లోని సర్దార్ వల్లభ్‌భాయ్ పటేల్ నేషనల్ పోలీస్ అకాడమీ (ఎస్‌వీపీఎన్‌పీఏ)లో తనతో పాటు శిక్షణ పొందుతున్న మహిళా అధికారిణి జూలై 18న ఉదయ్ కృష్ణ రెడ్డిపై పోలీసులకు ఫిర్యాదు చేశారు. బాధితురాలి ఫిర్యాదు మేరకు అత్తాపూర్ పోలీసులు భారతీయ న్యాయ సంహిత, ఐటీ చట్టంలోని పలు సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు. పోలీసుల కథనం ప్రకారం.. 2025 ఐపీఎస్ బ్యాచ్‌కు చెందిన ఉదయ్ కృష్ణ రెడ్డి, గతంలో ఆంధ్రప్రదేశ్ పోలీసు శాఖలో కానిస్టేబుల్‌గా పనిచేశాడు. బాధితురాలితో అతనికి 2025 మధ్యలో ఇన్‌స్టాగ్రామ్ ద్వారా పరిచయం ఏర్పడింది. లాల్ బహదూర్ శాస్త్రి నేషనల్ అకాడమీ ఆఫ్ అడ్మినిస్ట్రేషన్ (ఎల్‌బీఎస్ఎన్ఏఏ), ఎస్‌వీపీఎన్‌పీఏలో శిక్షణ సమయంలో వారి మధ్య సంబంధం కొనసాగింది. అయితే, తరచూ గొడవలు, భావోద్వేగ బ్లాక్‌మెయిలింగ్, అనుమానం వంటివి చోటుచేసుకున్నాయి. కొంతకాలం తర్వాత బాధితురాలు అతనితో సంబంధాన్ని తెంచుకుని మరొకరిని వివాహం చేసుకోవడంతో ఉదయ్ కృష్ణ రెడ్డి ఆమెను బెదిరించడం ప్రారంభించాడు. తమ వ్యక్తిగత చాట్‌లను బయట పెడతానని బెదిరించాడు. ఆత్మహత్య చేసుకుంటానని, ఆయుధాలు చూపించి భయపెట్టడం, ఆమె ల్యాప్‌టాప్‌ను పగలగొట్టడం, సోషల్ మీడియాలో నకిలీ ఖాతాలు సృష్టించడం వంటి చర్యలకు పాల్పడినట్లు పోలీసులు తెలిపారు. దర్యాప్తులో భాగంగా, నిందితుడికి ఆంధ్రప్రదేశ్‌కు చెందిన మరో మహిళతో కూడా సన్నిహిత సంబంధాలు ఉన్నట్లు పోలీసులు కొత్త ఆధారాలు సేకరించారు. ఈ రెండు రోజుల విచారణలో ఈ కొత్త కోణంపై పోలీసులు మరింత సమాచారం రాబట్టే అవకాశం ఉంది.

## జొన్న రైతులకు రూ.994 కోట్ల జమ

జొన్న రైతులకు రూ.994 కోట్లు జమ చేశామని తెలంగాణ వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ప్రకటించారు. 1.01లక్షల మంది రైతుల ఖాతాల్లో నేరుగా నగదు జమ చేసినట్లు స్పష్టం చేశారు. దేశానికే ఆదర్శంగా తెలంగాణ జొన్న కొనుగోలు విధానాన్ని తీసుకువచ్చామని ప్రస్తావించారు. ఎంఎస్పీతో రికార్డు స్థాయిలో జొన్నలు కొనుగోలు చేస్తున్నామని వెల్లడించారు. రైతు పండించిన ప్రతి గింజకు గిట్టుబాటు ధర అందజేస్తున్నామని తెలిపారు. FFS అమలును మరో పది జిల్లాలకు విస్తరిస్తున్నామని మంత్రి తుమ్మల వ్యాఖ్యానించారు. ఎరువుల విక్రయాల్లో డిజిటల్ ద్వారా పర్యవేక్షిస్తున్నామని అన్నారు. ఆధార్‌తో ఎరువులను కొనుగోలు చేస్తున్నామని చెప్పారు. రియల్‌టైమ్ స్టాక్ సమాచారం తమకు ఉందని వెల్లడించారు. బ్లాక్ మార్కెటింగ్‌కు FFS వ్యవస్థ చెక్ పెడుతుందని తెలిపారు. ఆయిల్ పామ్ విస్తరణపై అధికారులకు ప్రత్యేక ఆదేశాలు జారీ చేశామని పేర్కొన్నారు. అన్నదాతలకు వెంటనే ఆయిల్ పామ్ మొక్కలు అందజేయాలని సూచించారు.

**యువ ఆవిష్కర్తలకు ప్రోత్సాహం..**

డ్రిప్‌ను ఏర్పాటు చేయడం ఆలస్యం కాకూడదని మంత్రి తుమ్మల ఆదేశించారు. దీనిపై గ్రామాల్లో రైతులకు విస్తృత అవగాహన కల్పించాలని దిశానిర్దేశం చేశారు. యువ ఆవిష్కర్తలకు ప్రభుత్వం పూర్తి ప్రోత్సాహం అందజేస్తోందని పేర్కొన్నారు. హ్యాండ్లూమ్ హ్యాకథాన్-2026 విజేతను మంత్రి సన్మానించారు. జాతీయ ప్రథమ బహుమతి సాధించిన విద్యార్థి వగ్గ శ్రీరామ్‌కు అభినందనలు తెలిపారు. నేతన్నల కోసం వినూత్న 'ఎర్గోనామిక్ బ్యాక్ సపోర్ట్' ను మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆవిష్కరించారు.

## హైదరాబాద్ వాసులకు చల్లని కబురు..

హైదరాబాద్ వాసులకు భారత వాతావరణ శాఖ ఊరటనిచ్చే వార్త అందించింది. శనివారం వరకు హైదరాబాద్ సహా పరిసర ప్రాంతాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన ఈదురుగాలుల వీస్తూ వర్షాలు కురిసే అవకాశం ఉందని వెల్లడించింది. ఈ వర్షాలతో నగరంలో ప్రస్తుతం నెలకొన్న వర్షపాతం లోటు తగ్గుతుందని అధికారులు అంచనా వేస్తున్నారు. ప్రస్తుత నైరుతి రుతుపవనాల సీజన్‌లో ఇప్పటివరకు హైదరాబాద్‌లో సాధారణంగా 313.7 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదు కావాల్సి ఉంది. కానీ, కేవలం 277.3 మి.మీ. మేర మాత్రమే కురిసింది. దీనివల్ల సుమారు 12 శాతం వర్షపాతం లోటు ఏర్పడింది. రాబోయే వర్షాలతో ఈ లోటు భర్తీ కావడంతో పాటు, రాష్ట్రంలోని జలాశయాల నీటి మట్టాలు కూడా పెరుగుతాయని భావిస్తున్నారు. తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి ప్రణాళిక సొసైటీ గణాంకాల ప్రకారం, రాష్ట్రవ్యాప్తంగా వర్షపాతం దాదాపు సాధారణ స్థితిలోనే ఉంది. రాష్ట్రంలో సాధారణ వర్షపాతం 402.1 మి.మీ. కాగా, ఇప్పటివరకు 379 మి.మీ. నమోదైంది. ముఖ్యంగా కామారెడ్డి జిల్లాలో అత్యధికంగా 581 మి.మీ. వర్షపాతం నమోదైంది. ఇక్కడ సాధారణ వర్షపాతం 442.6 మి.మీ. మాత్రమే. మేడ్చల్, రంగారెడ్డి జిల్లాల్లోనూ సాధారణం కంటే ఎక్కువ వర్షాలు కురిశాయి. రానున్న రోజుల్లో తెలంగాణలోని అన్ని జిల్లాల్లో అక్కడక్కడా తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు లేదా ఉరుములతో కూడిన జల్లులు పడే అవకాశం ఉందని వాతావరణ శాఖ తన తాజా బులెటిన్‌లో పేర్కొంది. వర్షం కురిసే సమయంలో గంటకు 30 నుంచి 40కిలోమీటర్ల వేగంతో బలమైన ఈదురుగాలులు వీయవచ్చని అధికారులు అంచనా వేశారు.

VARTHAA SAKSHAMU RNI.Title Code: APTEL/25/A5153
Editor : SAGINALA RAVI KUMAR

# అంతరాష్ట్ర దొంగ అరెస్ట్... నంద్యాలలో చోరీ కేసుకు తెర

-రూ.15 లక్షల విలువైన 115 గ్రాముల బంగారు ఆభరణాల స్వాధీనం
-మరో ఇద్దరు నిందితుల కోసం ప్రత్యేక బృందాల వేట
-పోలీస్ సిబ్బందిని అభినందించిన జిల్లా ఎస్పీ సునీల్ షోరన్ ఐపీఎస్

నంద్యాల ఆగస్టు 6 వార్త సాక్ష్యం
నంద్యాల తాలూకా పోలీస్ స్టేషన్ పరిధిలో గతంలో నమోదైన ఇంటి చోరీ కేసును ఛేదించి,కర్ణాటకకు చెందిన అంతరాష్ట్ర దొంగను అరెస్ట్ చేసినట్లు జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్,ఐపీఎస్ మీడియా సమావేశంలో,వెల్లడించారు.నిందితుడి వద్ద నుంచి సుమారు రూ.15 లక్షల విలువైన 115 గ్రాముల బంగారు ఆభరణాలను స్వాధీనం చేసుకున్నామని తెలిపారు.కేసులో మరో ఇద్దరు నిందితులు పరారీలో ఉన్నారని,వారి కోసం ప్రత్యేక పోలీసు బృందాలు గాలింపు చర్యలు కొనసాగిస్తున్నాయని తెలియజేశారు ,2025 మార్చి 7న నంద్యాల పట్టణంలోని శివసాయి గార్డెన్ ప్రాంతంలో నివసిస్తున్న కోదండరామిరెడ్డి దంపతులు ఇంటికి తాళం వేసి,బయటకు వెళ్లిన సమయంలో గుర్తుతెలియని వ్యక్తులు ఇంట్లోకి చొరబడి బంగారు ఆభరణాలను అపహరించారని ఆ కేసు పురోగతి పరిశీలన చేసి నిందితుల ఆచూకీ కోసం పోలీస్ సిబ్బందితో కలిసి చోరీకి పాల్పడ్డ దొంగల కోసం అన్వేషణ ప్రారంభించామని జిల్లా ఎస్పీ వివరించారు.బాధితుడి ఫిర్యాదు మేరకు నంద్యాల తాలూకా పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసి,దర్యాప్తు చేపట్టినట్లు తెలిపారు ఈ




కేసు దర్యాప్తును నంద్యాల సబ్ డివిజన్ ఏఎస్పీ సుస్మిత, ఐపీఎస్ పర్యవేక్షణలో ప్రత్యేక బృందాలు చేపట్టాయని ఎస్పీ తెలిపారు.గురువారం నంద్యాల రైతునగర్ బ్రిడ్జి వద్ద వాహనాల తనిఖీల సందర్భంగా పోలీసులను చూసి ఓ అనుమానితుడు తప్పించుకు నేందుకు ప్రయత్నిం చగా అదుపులోకి తీసుకుని విచారించగా, చోరీ కేసులో తన ప్రమేయాన్ని అంగీకరించినట్లు చెప్పారు. అరెస్టైన నిందితుడు కర్ణాటక రాష్ట్రం ఉత్తర కన్నడ జిల్లా దండేలికి చెందిన జాఫర్ అలీ మహమ్మద్ హనీఫ్ సాగర్ (36) సం"అని, అతని వద్ద నుంచి దొంగిలి ంచిన 115 గ్రాముల బంగారు ఆభరణాలను స్వాధీనం చేసుకున్నామని ఎస్పీ తెలిపారు.కేసులో రెండో నిందితుడు నితీశ్ డాప్లే మృతి చెందగా,మరో ఇద్దరు నిందితులు పరారీలో ఉన్నారని వెల్లడిం చారు.ఈ కేసును ఛేదించడంలో కీలక పాత్ర పోషించిన నంద్యాల తాలూకా సీఐ ఆర్. ఈశ్వరయ్య, సీసీఎస్ ఇన్‌స్పెక్టర్ పి.సురేష్ కుమార్తో పాటు పోలీసు అధికారులు,సిబ్బందిని జిల్లా ఎస్పీ అభినందించారు. నేరాల నియంత్రణకు జిల్లా పోలీసులు కట్టుదిట్టమైన చర్యలు కొనసాగిస్తారని ఈ సందర్భంగా ఆయన స్పష్టం చేశారు.

# గుండ్లకమ్మ వాగు పూడిక తీసి ముప్పు తప్పించాలి- సిపిఐ





-వర్షాకాలం దృష్టిలో ఉంచుకొని అధికారులు తక్షణమే చర్యలు చేపట్టాలి
-ఏఐటీయూసీ నాయకుల డిమాండ్

ఆత్మకూరు ఆగస్టు 6 వార్త సాక్ష్యం
పట్టణశీ లోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల పక్కన నుండి ఆర్ టి డి కాలనీ వరకు ఉన్న గుండ్లకమ్మ వాగు ప్రస్తుతం పిచ్చిచెట్లు, మట్టి మరియు చెత్తాచెదారంతో పూర్తిగా పూడిపోయిందని, దీనివల్ల పట్టణ ప్రజలు, కాలనీ ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనే ప్రమాదం ఉందని సిపిఐ పార్టీ తాలూకా కార్యదర్శి టీ ప్రతాప్ ఏఐటీయూసీ నాయకులు షేక్.దూద్ పిరలు గురువారం ఆందోళన వ్యక్తం చేశారు. ?ఈ సందర్భంగా మాట్లాడుతూ వర్షాకాలంలో గుండ్లకమ్మ వాగు ఉధృతి చాలా ఎక్కువగా ఉంటుందని తెలిపారు. ప్రస్తుతం వాగులో చెట్లు, చెత్త పేరుకుపో వడం వల్ల నీటి ప్రవాహం మురుగుగా మారి స్థంబించిపోతోందన్నారు. దీనివల్ల సమీపంలోని ఇందిరా నగర్, ఏకలవ్య నగర్, గరీబ్ నగర్ తదితర కాలనీలు నీటి ముంపునకు గురయ్యే ప్రమాదం ఉందని హెచ్చరించారు. ముఖ్యంగా ?మున్సిపల్ అధికారులు తక్షణమే స్పందించి యుద్ధప్రాతిపదికన వాగు పూడిక తీత పనులు ?వర్షపు నీరు సజావుగా సాగిపోయేలా చర్యలు తీసుకుని, కాలనీవాసులను ముంపు భయం నుండి కాపాడలన్నారు రాబోయే వర్షాకాలం దృష్టిలో ఉంచుకొని డ్రైనేజీ కాలువలో పేరుకుపోయిన పూడికతీత పనులను చేపట్టాలని మున్సిపల్ అధికారులకు విజ్ఞప్తి చేశారు

# క్రీడాకారుల అభివృద్ధికి అన్ని విధాలుగా సహకరిస్తా





-స్పోర్ట్స్ క్లబ్ ఆధ్వర్యంలో జరిగే క్రీడలకు ఉత్సాహం
-జాతీయస్థాయిలో క్రీడాకారులు నియోజకవర్గానికి మంచి పేరు తీసుకురావాలి
-ఆత్మకూరు స్పోర్ట్స్ క్లబ్ చైర్మన్ పసిఫిల్ మున్నా సేవలకు అభినందనలు
-శ్రీశైలం నియోజకవర్గం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి

ఆత్మకూరు ఆగస్టు 6 వార్త సాక్ష్యం
శ్రీశైల నియోజకవర్గ క్రీడాకారులకు అన్ని విధాలుగా సహకరిస్తానని శ్రీశైలం నియోజకవర్గం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి తెలిపారు. గురువారం ఇటీవలే ఆత్మకూరు పట్టణంలోని ఎన్టీఆర్ కేవీకే స్టేడియం లో నిర్వహించిన అమరావతి ఛాంపియన్షిప్ శ్రీశైలం నియోజకవర్గస్థాయి క్రీడా పోటీల్లో సెలెక్షన్స్ పొంది జిల్లాస్థాయి లో పాల్గొనే క్రీడాకారులను అభినంది ంచారు. నేడు నంద్యాల జిల్లాస్థాయి లో జరిగే పోటీల్లో మంచి ప్రతిభ చూపించి నియోజకవర్గానికి మంచి పేరు తేవాలని తెలిపారు.స్టేడియం లో క్రీడాకారులకు తనవంతు సహాకారం ఎల్లప్పుడూ ఉంటుందని క్రీడాకారులకు భరోసా కల్పించారు. స్టేడియం లో క్రీడాకారులకు శిక్షకులచే మెలకువలు నేర్పి మంచి ఫలితాలు సాధించేలా చేస్తున్నా స్పోర్ట్స్ క్లబ్ చైర్మన్ పస్పిల్ మున్నా ను అభినందించారు. క్రీడాకారులకు జిల్లాస్తాయి నుంచి అంతర్జాతీయ స్తాయి లో పాల్గొనేలా అందరూ కష్టపడాలని సూచించారు. చదువుతో పాటు క్రీడల్లో ఉత్సాహంగా పాల్గొనా లన్నారు. ప్రతి ఒక్కరు చదువుతో పాటు క్రీడల్లో రాణించి దేశానికి మంచి పేరు తేవాలని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జూనియర్ కళాశాల అధ్యాపకులు అబ్దుల్ జబ్బార్, బాక్సింగ్ శిక్షకులు ఉపేంద్ర,కబడ్డీ శిక్షకులు సతీష్,వాలీబాల్ శిక్షకులు వినోద్, స్పోర్ట్స్ క్లబ్ కమిటీ సభ్యులు క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజానీకం ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికై ఈనెల 10న దేశవ్యాప్త నిరసనలు

ఆత్మకూరు ఆగస్టు 6 వార్త సాక్ష్యం
కార్మికులు, రైతాంగం, సామాన్య, ప్రజానికం ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికై క్విట్ ఇండియా ఉద్యమ స్ఫూర్తితో ఈ నెల 10న దేశవ్యాప్తంగా నిరసనలను చేపడుతున్నట్లు సిఐటియు జిల్లా కార్యదర్శి ఏ.నాగరాజు, జిల్లా సహాయ కార్యదర్శులు శివ రామ్, రామ్ నాయక్ లు అన్నారు. గురువారం పట్టణంలోని సుదర్శన వర్మ భవనంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ కార్మిక హక్కులను హరించి వేస్తున్న లేబర్ కోడ్ లను రద్దు చేయాలన్నారు. పర్మినెంట్ పనుల్లో ఉన్న ఔట్సోర్సింగ్ కాంట్రాక్ట్ కార్మికులలందరినీ పర్మినెంట్ చేయాలన్నారు. కార్మికులకు కనీస వేతనం అందని ద్రాక్షలా మారిందన్నారు. బిజెపి మోడీ పాలనలో మునిపెన్నడూ లేనంతగా నిరుద్యోగం, ధరల పెంపు ట్రేడ్ యూనియన్ హక్కుల పై దాడి విద్యుత్ తో సహా ఆర్టీసీ, మున్సిపల్ సేవలు, ప్రైవేటీ కరణ ప్రభుత్వ రంగ సంస్థలను కార్పొరేట్లకు కట్టబెట్టడం ప్రజాస్వామ్య హక్కుల పై దాడి జరుగుతుందన్నారు. వీటికి తోడు ప్రజలను కులాలు, మతాలు వారీగా విడగొడుతున్నారని వీటిని ఎదిరించి ఐక్యంగా నిలబడాలన్నారు. ప్రజలను ఐక్యంగా నిలబెట్టాలని కార్మికులు రైతులు ప్రజా స్వామ్య శక్తులు రాజ్యాంగాన్ని కాపాడుకోవాలని, జీవనోపా



దులను, లౌకిక తత్వాన్ని రచించుకోవాలన్నారు. అందుకు నాందిగా ఈ నెల 10న నియోజకవర్గ, జిల్లా కేంద్రాల్లో జరిగే నిరసన కార్యక్రమాల్లో పెద్ద ఎత్తున పాల్గొనాలని పిలుపునిచ్చారు.

## కొత్తపల్లిలో తల్లి పాల వారోత్సవ కార్యక్రమం



కొత్తపల్లి ఆగస్టు 6 వార్త సాక్ష్యం
తల్లి పాలతోనే బిడ్డలకు అమృతమని తల్లిపాలే బిడ్డలకు ఆరోగ్యమని ఐసిడిఎస్ సూపర్వైజర్లు కుమారి, నాగేశ్వరమ్మ తెలిపారు. గురువారం మండల కేంద్రమైన కొత్తపల్లిలో తల్లిపాల వారోత్సవ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ముందుగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మొదలుకొని బస్టాండ్ వరకు ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తల్లిపాలు బిడ్డలకు అమృతం లాంటిది అన్నారు. తల్లిపాలతోనే పిల్లలకు ఆరోగ్యం అన్నారు. పుట్టిన వెంటనే పిల్లలకు తల్లిపాలు పట్టించాలి అన్నారు. అలా పట్టించిన పిల్లలకు పెద్దగైన తర్వాత రోగాలు తట్టుకొని శక్తి ఉంటుందన్నారు. డబ్బా పాలు తాపడం వల్ల రోగాలు వస్తున్నాయి అన్నారు. అలాగే అంగన్వాడి సెంటర్లలో లభిస్తున్న పౌష్టికాహారం గురించి విద్యార్థినీలకు వివరించారు. ప్రతి విద్యార్థిని గ్రామాల్లో ఉన్న మహిళలకు పౌష్టికాహారం గురించి వివరించాలన్నారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు మండలంలోని అంగన్వాడి సిబ్బంది విద్యార్థినీలు పాల్గొన్నారు.

## నేడు శ్రీశైలంలో జరిగే వరుణయాగ సహిత సహస్ర ఘటాభిషేకానికి దేవదాయశాఖ మంత్రికి ఆహ్వానం



శ్రీశైలం ఆగస్టు 6 వార్త సాక్ష్యం
సకాలంలో వర్షాలు కురిసి పంటలు బాగా పండి రాష్ట్రం సశ్యశ్యామలంగా ఉండాలనే సంకల్పంతో నేటి నుంచి ఈనెల 11వ తేదీ వరకు శ్రీశైల పుణ్యక్షేత్రంలో వరుణయాగసహిత సహస్ర ఘటాభిషేకాన్ని నిర్వహిస్తున్న సందర్భంగా ఆంధ్రప్రదేశ్ దేవదాయ శాఖ మంత్రివర్యులు .ఆనం రామనారాయణరెడ్డిని గురువారం అమరావతి సచివాలయంలో శ్రీశైలం ధర్మకర్తల మండలి అధ్యక్షులు పోతుగుంట రమేష్‌నాయుడు, ఆలయ కార్యనిర్వహణాధికారి యం.శ్రీనివాసరావు, ధర్మకర్తల మండలి సభ్యులు ఎ.వి.రమణ, వేదపండితులు ఆహ్వాన పత్రికతో మర్యాదపూర్వకంగా దేవదాయ శాఖ మంత్రి ఆహ్వానం పలికారు ముందుగా దేవదాయశాఖ మంత్రివర్యులకు వేద ఆశీర్వచనంతో పాటు శేషవస్త్రాలు, ప్రసాదాలను అందజేశారు దేవాదాయ అభివృద్ధి శ్రీశైలం వచ్చే భక్తాదులకు కావాల్సిన మౌలిక సదుపాయాలపై దేవదాయ శాఖ మంత్రి ఆనం నారాయణరెడ్డి ఆలయ అధికారులను అడిగి పలు విషయాలు తెలుసుకున్నారు.

# సంక్షేమంపై కీలక భేటీ



బాపట్ల ఆగస్టు 6 వార్త సాక్ష్యం
లోక్‌సభ ప్యానల్ స్పీకర్, బాపట్ల ఎంపీ తెన్నేటి కృష్ణప్రసాద్ కేంద్ర సామాజిక న్యాయం, సాధికారత శాఖ మంత్రి డాక్టర్ వీరేంద్ర కుమార్ను గురువారం న్యూఢిల్లీలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంతో పాటు బాపట్ల పార్లమెంట్ నియోజకవర్గంలో కేంద్ర సంక్షేమ పథకాల అమలు, సామాజిక సాధికారత కార్యక్రమాలు, అభివృద్ధి అంశాలపై చర్చించారు.బాపట్లలో కేంద్ర సంక్షేమ పథకాల అమలును వేగవంతం చేయడంతో పాటు ఎస్సీ, ఎస్టీ, బీసీ, దివ్యాంగులు, వృద్ధుల సంక్షేమానికి అవసరమైన నిధులు, సహాయక పరికరాలు, ప్రత్యేక శిక్షణ కార్యక్రమాలను విస్తృతంగా మంజూరు చేయాలని ఎంపీ కోరారు. అలాగే కేంద్ర నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాల ద్వారా స్థానిక యువతకు మెరుగైన ఉపాధి అవకాశాలు కల్పించాలని విజ్ఞప్తి చేశారు.ఎంపీ వినతులపై స్పందించిన కేంద్ర మంత్రి డాక్టర్ వీరేంద్ర కుమార్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి, బాపట్ల పార్లమెంట్ నియోజకవర్గానికి కేంద్ర ప్రభుత్వం నుంచి అవసరమైన సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు.

VARTHAA SAKSHAMU
వార్త సాక్ష్యం
తెలుగు దిన పత్రిక
Editor : SAGINALA RAVI KUMAR
శుక్రవారం 7 ఆగస్టు 2026

# దివ్యాంగుల సమస్యలపై వినతి



మంగళగిరి ఆగస్టు 6 వార్త సాక్ష్యం

జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామ్ తాళ్లూరిని గురువారం మంగళగిరిలోని జనసేన పార్టీ కేంద్ర కార్యాలయంలో దివ్యాంగుల జనసైనికులు కలిసి రాష్ట్రంలోని దివ్యాంగులు ఎదుర్కొంటున్న పలు సమస్యలపై వినతిపత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా జనసేన దివ్యాంగుల జనసేనకుడు గోగన ఆదిశేషు ఆధ్వర్యంలో కోకి రాజశేఖర్, శెట్టి వారి రఘు, ఏడుకొండలు, సుభాని, హనీ తదితరులు దివ్యాంగుల సమస్యలను వివరించారు. రాష్ట్రవ్యాప్తంగా దివ్యాంగ జనసైనికులకు సమన్వయం, ప్రాతినిధ్యం కల్పించేందుకు జనసేన పార్టీలో రాష్ట్ర స్థాయి దివ్యాంగుల వింగ్‌ను అధికారికంగా ఏర్పాటు చేయాలని కోరారు. అలాగే తిరుమల శ్రీవారి దర్శనానికి వచ్చే దివ్యాంగులకు గతంలో అమలులో ఉన్న ప్రత్యేక దర్శన విధానాన్ని పునరుద్ధరించాలని, రాష్ట్రంలోని ప్రతి ప్రభుత్వ కార్యాలయంలో ర్యాంపులు, వీల్‌చైర్లు తదితర సౌకర్యాలు కల్పించాలని విజ్ఞప్తి చేశారు. దివ్యాంగుల హక్కుల చట్టం--2016ను పూర్తిస్థాయిలో అమలు చేయడంతో పాటు దివ్యాంగుల కుటుంబాలకు నెలకు 300 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ లేదా సోలార్ విద్యుత్ సౌకర్యం కల్పించే ప్రత్యేక పథకాన్ని అమలు చేయాలని కోరారు. ఈ వినతులను జనసేన పార్టీ అధినేత, ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ దృష్టికి తీసుకెళ్లి, సానుకూల నిర్ణయం తీసుకునేలా చర్యలు చేపట్టాలని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామ్ తాళ్లూరిని ప్రతినిధులు కోరారు.

# ఆక్వా రైతులకు విద్యుత్ సబ్సిడీ కల్పించాలి



రేపల్లె ఆగస్టు 6 వార్త సాక్ష్యం

బాపట్ల జిల్లా రేపల్లె నియోజకవర్గంలోని ఆక్వా రైతులు అధికంగా విద్యుత్‌పైనే ఆధారపడి జీవనోపాధి సాగిస్తున్నందున వారికి విద్యుత్ సబ్సిడీ అందేలా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని బీజేపీ నాయకులు కోరారు. ఆక్వా రంగం ప్రస్తుతం విద్యుత్ వ్యయభారంతో తీవ్ర ఒత్తిడిని ఎదుర్కొంటోందని, రైతుల ఉత్పత్తి వ్యయాన్ని తగ్గించేందుకు ప్రభుత్వం విద్యుత్ సబ్సిడీ కల్పించడం అవసరమని వారు పేర్కొన్నారు. ఆక్వా రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం సానుకూలంగా పరిశీలించి, వారికి అవసరమైన సహాయ సహకారాలు అందించే దిశగా చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు పిన్ని సాంబశివరావు, రేపల్లె రూరల్ అధ్యక్షుడు ఏమినేని డానియల్ బాబు, పీత రవి, రాజు, ఆక్వా రైతుల కన్వీనర్ అన్నం సాయి తదితరులు పాల్గొన్నారు.

# ఉపరాష్ట్రపతితో ఎంపీల బృందం భేటీ



గుంటూరుఆగస్టు 6 వార్త సాక్ష్యం

తెలుగుదేశం పార్టీ లోక్‌సభ సభ్యుల పార్లమెంటరీ ప్రతినిధి బృందం మంగళవారం భారత ఉపరాష్ట్రపతిని ఆయన కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసింది. ఈ బృందంలో బాపట్ల ఎంపీ, లోక్‌సభ ప్యానెల్ స్పీకర్ తెన్నేటి కృష్ణప్రసాద్ మరియు పల్నాడు ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతి విజన్, అభివృద్ధి ప్రణాళికలు, రాష్ట్ర పురోగతి, భవిష్యత్ కార్యాచరణను ప్రతిబింబించే ప్రత్యేక పుస్తకాన్ని టీడీపీ ఎంపీలు ఉపరాష్ట్రపతికి అందజేశారు. అమరావతి నిర్మాణం రాష్ట్ర అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తుందని వారు వివరించారు. ఈ సమావేశంలో ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి, అమరావతి రాజధాని ప్రాధాన్యం, రాష్ట్ర భవిష్యత్ అభివృద్ధి ప్రణాళికలు తదితర అంశాలపై ఉపరాష్ట్రపతితో టీడీపీ ఎంపీలు చర్చించారు. అమరావతిపై సమగ్ర సమాచారంతో రూపొందించిన పుస్తకాన్ని అందించినందుకు ఉపరాష్ట్రపతి ప్రతినిధి బృందాన్ని అభినం దించారు. టీడీపీ ఎంపీలతో ఆయన ఆప్యాయంగా ముచ్చటిస్తూ రాష్ట్ర అభివృద్ధికి సంబంధించిన పలు అంశాలపై అభిప్రాయాలు పంచుకున్నారు.

# శ్రీశైలం మాజీ ఎమ్మెల్యే శిల్పా చక్రపాణి రెడ్డి ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్ష ప్రారంభం









-ఆత్మకూరు పట్టణంలో భారీ సంఖ్యలో తరలివచ్చిన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నేతలు

-కూటమి నేతలు చెప్పే అబద్దాల మాటలను తిప్పి కొట్టడమే వైసిపి నైజం

-డీఎస్సీలో మోసం చేసిన విద్యాశాఖ మంత్రిని తక్షణమే అరెస్టు చేయాలి

ఆత్మకూరు ఆగస్టు 6 వార్త సాక్ష్యం

వై.ఎస్.ఆర్. కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు రాష్ట్రంలో అన్ని అసెంబ్లీ స్థానాలలో వైసిపి మాజీ ఎమ్మెల్యేల ఆధ్వర్యంలో నిర్వహించిన రిలే నిరాహార దీక్ష కార్యక్రమానికి శ్రీశైలం నియోజకవర్గం వైసిపి పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున రిలే నిరాహార దీక్షలు చేపట్టారు. గురువారం ఆత్మకూరు పట్టణంలో ఆర్టీసీ బస్టాండ్ కి ఎదురుగా శ్రీశైలం నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే శిల్పా చక్రపాణి రెడ్డి ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్షను ప్రారంభించారు వైసీపీ పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రముఖ న్యాయవాదులు మాజీ ఎమ్మెల్యే శిల్పాకు సంఘీభావం తెలిపేందుకు తరలివచ్చారు డీఎస్సీ ప్రక్రియలో జరిగిన అక్రమాలపై సీబీఐ విచారణ జరిపించాలని, పెండింగ్ లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్ నిధులను వెంటనే విడుదల చేయాలని, అలాగే ఎన్నికల హామీ ప్రకారం నిరుద్యోగ భృతిని అమలు చేయాలని వారు ప్రధానంగా డిమాండ్ చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో భాగంగా శ్రీశైలం నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు శిల్పా చక్రపాణి రెడ్డి ఉదయం 10:00 గంటల నుంచి సాయంత్రం 5:00 గంటల వరకు దీక్షలో కూర్చున్నారు. ఆయనతో పాటు ఆత్మకూరు పట్టణ మండల పరిధిలోని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నిరుద్యోగులు, విద్యార్థులు, యువత, వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. సాయంత్రం 5:00 గంటలకు శిల్పా చక్రపాణి రెడ్డి కి, ఇతర నాయకులకు నిమ్మరసం ఇచ్చి దీక్షను విరమింపజేశారు. ఈ కార్యక్రమంలో శ్రీశైలం నియోజకవర్గ నాయకులు శిల్పా భువనేశ్వర్ రెడ్డి , వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ మైనార్టీ సీనియర్ నాయకులు అంజాద్ అలీ, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మైనార్టీ నాయకుడు మోమిన్, అహ్మద్ హుస్సేన్, మోమిన్ ముస్తఫా పట్టణ అధ్యక్షులు ఎన్ ఎస్ సయ్యద్ మీర్. మండల అధ్యక్షులు రాజమోహన్ రెడ్డి, కిష్టాపురం మాజీ సర్పంచ్ లక్ష్మి రెడ్డి, సంజీవనగర్ తండా వైసీపీ సీనియర్ నాయకులు మాజీ సర్పంచ్ శివశంకర్ నాయక్, మాజీ వార్డ్ కౌన్సిలర్లు గ్రామ సర్పంచులు జెడ్పిటిసిలు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అభిమానులు నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే- మాజీ ఎమ్మెల్యే శిల్పాకు తప్పనిసరిగా మంత్రి పదవి

-రాష్ట్ర మంత్రిగా మాజీ ఎమ్మెల్యే శిల్పా చక్రపాణి రెడ్డిని చూడాలన్నదే నియోజకవర్గ ప్రజల కళ

-ఆత్మకూరు పట్టణంలో జరిగిన రిలే నిరాహాం దీక్షలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకుల ఆశయం

-రాబోయే రోజుల్లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మాజీ ఎమ్మెల్యే శిల్పా చక్రపాణి రెడ్డిని చూడడమే మా లక్ష్యం

-మాటతప్పడు మడమ తిప్పడు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో మాజీ ఎమ్మెల్యే శిల్పా రాజకీయం

-పేద ప్రజల గుండెచప్పుడే మాజీ ఎమ్మెల్యే శిల్పా చక్రపాణి రెడ్డి మనోధైర్యం





ఆత్మకూరు ఆగస్టు 6 వార్త సాక్ష్యం

బడుగు బలహీన వర్గాలకు అండగా ఉంటూ నిత్యం ప్రజల్లో అలుపెరగని పోరాటం చేస్తూ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి అన్ని విధాలుగా కృషి చేస్తున్న శ్రీశైలం నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే శిల్పా చక్రపాణి రెడ్డి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాబోయే రోజుల్లో అధికారంలోకి వస్తే... రాష్ట్ర మంత్రిగా చూడడమే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నేతల ఆశయమని అన్నారు గురువారం పట్టణంలో ఏర్పాటుచేసిన రిలే నిరాహార దీక్ష కార్యక్రమంలో భాగంగా కొందరు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ శ్రీశైలం నియోజకవర్గం ప్రజల కల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ఎన్నో రోజుల నుంచి ఎదురుచూస్తున్న పార్టీ గెలుపు తప్పనిసరిగా ఉంటుందని పలువురు వక్తలు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ దీక్షా శిబిరం ముందర బహిరంగంగా మాట్లాడారు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్య మంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆశీస్సులతో రాజకీయంగా శ్రీశైలం నియోజకవర్గం లో తనదైన శైలిలో చక్రం తిప్పుతున్న మాజీ ఎమ్మెల్యే శిల్పా చక్రపాణి రెడ్డికి ఊరూర ప్రజానీరాజనం ఉంటుందని దీక్షా శిబిరం ముందు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు మాట్లాడడం ఆత్మకూరు పట్టణంలో మాజీ ఎమ్మెల్యే శిల్పా చక్రపాణి రెడ్డి మంత్రి పదవిపై హాట్ టాపిక్ గా మారింది.

# నేడు శ్రీశైలం పుణ్యక్షేత్రంలో.. వరుణయాగ సహిత సహస్రఘటాభిషేకం ప్రారంభం

శ్రీశైలం ఆగస్టు 6 వార్త సాక్ష్యం

సకాలంలో తగినంత వర్షాలు కురిసి పంటలు బాగా పండి రాష్ట్రం సశ్యశ్యామలంగా ఉండాలనే సంకల్పంతో శ్రీశైల దేవస్థానం నిర్వహిస్తున్న వరుణయాగ సహిత సహస్రఘటాభిషేకం ప్రారంభవుతుందని గురువారం ధర్మకర్తల మండలి అధ్యక్షులు పోతు గుంటరమేష్‌నాయుడు కార్యనిర్వహణాధికారి యం. శ్రీనివాసరావు తెలియజేశారు. ఈ కార్యక్ర మంలో భాగంగా నేడు శ్రీశైల పుణ్యక్షేత్రంలో ఉదయం నుంచే గణపతిపూజ, ఋత్విగ్వరణం, ఋష్యశృంగజపం, వారుణానువాక పారా యణలు, వరుణజపం, భాగవత, విరాటపర్వపారాయణలు, పంచాక్షరి జపం జరిపించబడుతాయన్నారు. ఈ కార్యక్రమములో దేవస్థానం అర్చకస్వాములు, వేదపండితులతో పాటు ఇతర ప్రాంతాల నుంచి రానున్న సుమారు 36 మంది ఋత్వికులు కూడా ఆయా కార్యక్రమాలలో పాల్గొనున్నారని వారు తెలియజేశారు. అదేవిధంగా 8వ తేదీ నుంచి 11 వ తేదీ వరకు ప్రతీరోజు ఋష్యశృంగజపం, వారుణానువాక పారాయణలు, వరుణ జపం, భాగవత, విరాటపర్వపారాయణలు, పంచాక్షరి జపం జరిపించబడుతాయన్నారు. అలాగే 9వ తేదీ విశేష కార్యక్రమాలలో భాగంగా ఉదయం యాగశాల ప్రవేశం, శివసంకల్పం, గణపతిపూజ, స్వస్తి పుణ్యాహావాచనం, చండీశ్వరపూజ, కంకణ పూజ, కంకణధారణ, ఋత్విగ్వరణం, అఖండస్థాపన, రుద్ర,చండీ కలశస్థాపనలు, మండపారాధనలు, ఘటశుద్ధి, ఘటాలంకారములు, రుద్రపారాయణలు జరిపించడుతాయని పేర్కొన్నారు. అదేవిధంగా సాయంత్రం అంకురారోపణ, అగ్నిప్రతిష్ఠాపన, రుద్రహోమం, ఉపాంగదేవతాహవనాలు, జపాంగ హవనాలు, ఏకాదశ రుద్ర ఋష్యశృంగ సహిత సహస్రఘటస్థాపన, కలశార్చనలు, రుద్రపారాయణలు జరిపించబడుతాయని తెలిపారు. 10వ తేదీ ఉదయం ఏకాదశ రుద్ర ఋష్యశృంగ సహిత సహస్రఘటార్చన, మహాన్యాసపారాయణలు, రుద్ర, కారక, శతానువాక పారాయణ, వేదపారయణలు, వారుణానువాక సహిత ఋష్యశృంగపారాయణ, రుద్రహోమం, చండీపారాయణ, శ్రీచక్రార్చన, నవావరణార్చన, విశేషకుంకుమార్చనలు నిర్వహిస్తామని తెలియజేశారు ఉదయం గం.7.00లకు నదీపూజ, పుణ్యనదీజలాలతో పాతాళేశ్వ రస్వామి వారికి, నందీశ్వరస్వామి వారికి, అంకాళమ్మవారికి, బయలువీరభద్రస్వామివారికి అభిషేకం జరిపించబడుతుందని చెప్పారుఅనంతరం ప్రధాన ఘటాలతో ఆలయ ప్రదక్షిణ, మల్లికార్జునస్వామివారికి పంచామృతాభిషేకం, ప్రధాన ఘటాభిషేకం, సహస్రఘటాభిషేకం, 11 వతేదీన పూర్ణాహుతి, కలశోద్వాసనతో వరుణయాగ సహిత సహస్రఘటాభిషేకం ముగించబడుతుందని తెలియజేశారు.





VARTHAA SAKSHAMU RNI Title Code: APTEL/25/A5153
వార్త సాక్ష్యం
తెలుగు దిన పత్రిక
Editor : SAGINALA RAVI KUMAR


## టిడిపి యువనేత... వై యుగంధర్ రెడ్డి జన్మదిన వేడుకల సందర్భంగా పలు సేవా కార్యక్రమాలు






**-పట్టణంలో ప్రభుత్వ వైద్యశాలలో గర్భవతులకు బాలింతలకు రోగులకు బెడ్లు పంపిణీ**

**-మానవతా నిలయం వృద్ధాశ్రమంలో కేక్ కట్ చేస వై యుగంధర్ రెడ్డి జన్మదిన వేడుకల సంబరాలు**

**-కూటమి పాలనలో అన్ని సామాజిక వర్గాలకు సమన్యాయం చేసే యువనేత**

**-ఆపదలో ఉన్న నిరుపేదలకు ఆపద్బాంధవుడు**

**-సోము రెడ్డి, హరి గౌడ్ ఆధ్వర్యంలో ఆత్మకూరులో పలు సేవా కార్యక్రమాలు**

ఆత్మకూరు ఆగస్టు 6 వార్త సాక్ష్యం

శ్రీశైలం నియోజకవర్గం లో పేద ప్రజలకు ఆపద్బాంధవుడు అన్ని సామాజిక వర్గాలకు సమన్వయం చేసే యువ నేత టిడిపి పార్టీ సీనియర్ నాయకులు వై. యుగంధర్ రెడ్డి, జన్మదిన వేడుకల సందర్భంగా గురువారం ఆత్మకూరు పట్టణంలో ప్రభుత్వ వైద్యశాలలో సోము రెడ్డి, హరి గౌడ్ ఆధ్వర్యంలో గర్భిణి బాలింతలకు మహిళలకు రోగులకు బెడ్లు, పండ్లు, పంపిణీ చేశారు, మానవత వృద్ధాశ్రమంలో కేక్ కట్ చేసి వృద్ధుల మధ్యలో టిడిపి పార్టీ యువ నేత యుగంధర్ రెడ్డి జన్మదిన వేడుకలను పెద్ద ఎత్తున నిర్వహించారు ఈ సందర్భంగా ఆత్మకూరు పట్టణంలో వై. యుగంధర్ రెడ్డి , అభిమానులు స్నేహితులు శ్రేయోభిలాషులు పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పలు సేవా కార్యక్రమాలు నియోజకవర్గ స్థాయిలో నిర్వహించి జన్మదిన వేడుకలను పెద్ద ఎత్తున టిడిపి నాయకులు సంబరాలు నిర్వహించుకున్నారు జన్మదిన వేడుకల్లో సేవా కార్యక్రమాలు చేపట్టిన పార్టీ నాయకులకు కార్యకర్తలకు పేరుపేరునా ప్రత్యేక అభినందనలు తెలియజేశారు.



# కూటమి పాలనలో అభివృద్ధి బాటలో ఆంధ్రప్రదేశ్

**-ఎమ్మెల్యే నక్కా ఆనంద్ బాబు**

గుంటూరు ఆగస్టు 6 వార్త సాక్ష్యం

కూటమి ప్రభుత్వం గత ప్రభుత్వం సృష్టించిన ఆర్థిక సంక్షోభాన్ని అధిగమించి రాష్ట్రాన్ని తిరిగి అభివృద్ధి బాటలో నడిపిస్తోందని వేమూరు ఎమ్మెల్యే, మాజీ మంత్రి నక్కా ఆనంద్ బాబు అన్నారు. గురువారం గుంటూరులోని క్యాంపు కార్యాలయంలో నిర్వహిoచిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు.ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రజలకు అందించిన "ప్రోగ్రెస్ రిపోర్ట్" రాష్ట్ర పునర్నిర్మాణానికి ప్రతిబింబమని పేర్కొన్నారు. గత ప్రభుత్వం విచ్చలవిడిగా అప్పులు చేయడం, కేంద్రంతో సమన్వయం కోల్పోవడం వల్ల రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ దెబ్బతిందని విమర్శించారు. అయితే కూటమి ప్రభుత్వం కేవలం రెండేళ్లలోనే ఆర్థిక వ్యవస్థను గాడిలో పెట్టి అభివృద్ధి, సంక్షేమాన్ని సమన్వయం చేస్తూ ముందుకు సాగుతోందని చెప్పారు.వైసీపీ ప్రభుత్వ హయాంలో నిలిచిపోయిన 86 కేంద్ర పథకాలను పునరుద్ధరించి, వేల కోట్ల రూపాయల కేంద్ర నిధులను రాష్ట్రానికి తీసుకువచ్చామని తెలిపారు. ఉద్యోగుల బకాయిలు, పెండింగ్ బిల్లులను చెల్లించడం ద్వారా ప్రభుత్వంపై ప్రజల్లో విశ్వాసాన్ని పునరుద్ధరించామని అన్నారు.గత రెండేళ్లలో సంక్షేమ కార్యక్రమాలకు భారీగా నిధులు కేటాయించి ఎన్టీఆర్ భరోసా, తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ, స్త్రీశక్తి, దీపం--2.0, ఎన్టీఆర్ వైద్యసేవ వంటి పథకాల ద్వారా కోట్లాది మందికి లబ్ధి చేకూరిందని వివరించారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీల సంక్షేమంతో పాటు మహిళా సాధికారతకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యం ఇస్తోందని పేర్కొన్నారు.అమరావతి రాజధాని, పోలవరం, రహదారులు, పోర్టులు, విమానా శ్రయాలు, జల్ జీవన్ మిషన్ వంటి కీలక మౌలిక సదుపాయాల అభివృద్ధికి భారీ నిధులు కేటాయించామని తెలిపారు.



ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో అభివృద్ధి, సంక్షేమం, సుపరిపాలనే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతోందని నక్కా ఆనంద్ బాబు పేర్కొన్నారు.

## ఆగస్టు 13 కార్యక్రమాల ఏర్పాట్లపై కలెక్టర్ క్షేత్రస్థాయి పరిశీలన




గుంటూరు, ఆగస్టు 6 వార్త సాక్ష్యం

ఆగస్టు 13న జరగనున్న స్టీల్ బ్రిడ్జి, సీడ్ యాక్సెస్ రోడ్ ప్రారంభోత్సవం, ఎమ్మెల్యే నివాస గృహాల సముదాయాన్ని సాధారణ పరిపాలన శాఖకు అప్పగించే కార్యక్రమానికి సంబంధించిన ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ సి.యం. సాయికాంత్ వర్మ గురువారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. జాయింట్ కలెక్టర్ అశుతోష్ శ్రీవాస్తవ, సీఆర్‌డీఏ అదనపు కమిషనర్ కొల్లాబత్తుల కార్తీక్, జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్‌తో కలిసి సీడ్ యాక్సెస్ రోడ్, స్టీల్ బ్రిడ్జి పరిసరాలు, ఎమ్మెల్యే క్వార్టర్స్‌ను సందర్శించి ఏర్పాట్ల పురోగతిని సమీక్షించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి పాల్గొనే ఈ కార్యక్రమం విజయవంతంగా నిర్వహించేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. కార్యక్రమానికి వచ్చే ప్రజాప్రతినిధులు, అధికారులు, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పార్కింగ్, ట్రాఫిక్ మళ్లింపు, భద్రతా ఏర్పాట్లు, వేదిక, తాగునీరు, విద్యుత్, పారిశుద్ధ్యం, వైద్య సేవలు, ప్రజలు కూర్చునే ఏర్పాట్లు తదితర అంశాలను పకడ్బందీగా పూర్తి చేయాలని సూచించారు. కార్యక్రమ ప్రాంగణంలో ప్రతి విభాగం బాధ్యతలను ముందుగానే నిర్ధారించి, నిర్ణీత గడువులో అన్ని పనులను పూర్తి చేయాలని స్పష్టం చేశారు. ఈ పరిశీలనలో రెవెన్యూ డివిజనల్ అధికారి కె. శ్రీనివాసరావు, తెనాలి ఆర్డీవో కె. శ్రీరమణి, జిల్లా ఆసుపత్రుల సమన్వయ అధికారి బి.వి. రంగారావు, గ్రామీణ నీటి సరఫరా విభాగం పర్యవేక్షక ఇంజనీర్ కె. కళ్యాణ చక్రవర్తి, ఎంటీఎంసీ కమిషనర్ అలీం బాషా, ఆర్ అండ్ బి పర్యవేక్షక ఇంజనీర్ ఆర్. శ్రీనివాసమూర్తి, జిల్లా పౌర సరఫరాల అధికారి పి. కోమలి పద్మ, అదనపు ఎస్పీ రవికుమార్‌తో పాటు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## అమరావతి చిత్రకళా వీధికి సర్వం సిద్ధం




గుంటూరు, ఆగస్టు 6 వార్త సాక్ష్యం

గుంటూరు నగరంలో ఈ నెల 8, 9 తేదీల్లో నిర్వహించనున్న 'అమరావతి చిత్రకళా వీధి' కార్యక్రమం కళాభిమానులకు ప్రత్యేక ఆకర్షణగా నిలవనుంది. కోరిటపాడు--విద్యానగర్ రోడ్డులో రెండు రోజులపాటు జరిగే ఈ భారీ చిత్రకళా ప్రదర్శనలో రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలకు చెందిన సుమారు 700 మంది కళాకారులు రూపొందించిన చిత్రాలను ప్రదర్శించనున్నట్లు ఆంధ్రప్రదేశ్ సృజనాత్మక సాంస్కృతిక సమితి చైర్‌పర్సన్ పొడపాటి తేజస్వి తెలిపారు. గురువారం డాక్టర్ మంగళంపల్లి బాలమురళీకృష్ణ సంగీత పాఠశాలలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. విదేశాల్లో నిర్వహించే చిత్రకళా ప్రదర్శనల తరహాలో రాష్ట్రంలో తొలిసారిగా రాజమహేంద్రవరంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించామని, మంచి ఆదరణ లభించడంతో రెండోసారి గుంటూరులో ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. మన సంస్కృతి, సంప్రదాయాలు, చరిత్ర, జీవన విధానం, ప్రకృతి, జానపద కళలు, సృజనాత్మక భావాలను ప్రతిబింబించే చిత్రాలు ఈ ప్రదర్శనలో ప్రధాన ఆకర్షణగా నిలుస్తాయని తెలిపారు. యువ కళాకారులకు వేదిక కల్పించడం, వారి ప్రతిభను ప్రజలకు పరిచయం చేయడం, కళలకు మరింత ప్రోత్సాహం అందించడమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యమని పేర్కొన్నారు. కళలు, సాహిత్యం, సంస్కృతి సమాజానికి దిశానిర్దేశం చేస్తాయని, కళాకారులను ప్రోత్సహించడం ద్వారా రాష్ట్ర కళా వైభవాన్ని భావితరాలకు చేరవేయవచ్చని అన్నారు. గుంటూరు నగర ప్రజలు, కళాభిమానులు, విద్యార్థులు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొని చిత్రకళా ప్రదర్శనను విజయవంతం చేయాలని ఆమె పిలుపునిచ్చారు. సమావేశంలో రాష్ట్ర సాంస్కృతిక శాఖ సంచాలకులు మల్లికార్జున్ పాల్గొన్నారు.

# భద్రతే మొదటి ప్రాధాన్యం

**-చందోలు ఎస్సై మాధవరావు**



చందోలు ఆగస్టు 6 వార్త సాక్ష్యం

బాపట్ల జిల్లా ఎస్పీ బి. ఉమా మహేశ్వర్ ఆదేశాల మేరకు చందోలు ఎస్ఐ కె. మాధవరావు ఆధ్వర్యంలో క్షేత్రస్థాయిలో విస్తృత వాహన తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా వాహనదారులకు రోడ్డు భద్రతా నియమాలపై అవగాహన కల్పిస్తూ పలు సూచనలు చేశారు.ప్రతి వాహనదారుడు తప్పనిసరిగా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని, ద్విచక్ర వాహనదారులు హెల్మెట్, నాలుగు చక్రాల వాహనదారులు సీటు బెల్ట్ ధరించడం తప్పనిసరి అని ఎస్ఐ మాధవరావు తెలిపారు. వాహనానికి సంబంధించిన డ్రైవింగ్ లైసెన్స్, రిజిస్ట్రేషన్, బీమా, కాలుష్య నియంత్రణ ధ్రువపత్రం తదితర పత్రాలు ఎల్లప్పుడూ వెంట ఉంచుకోవాలని సూచించారు. మద్యం సేవించి వాహనాలు నడిపితే కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు చట్టప్రకారం శిక్షలు విధిస్తామని హెచ్చరించారు. రోడ్డు భద్రతా నియమాలను ప్రతి ఒక్కరూ పాటించడం ద్వారా ప్రమాదాలను నివారించి సురక్షితంగా గమ్యస్థానాలకు చేరుకోవచ్చని ఎస్ఐ మాధవరావు పేర్కొన్నారు.ప్రజల ప్రాణ భద్రతే పోలీసు శాఖ ప్రధాన లక్ష్యమని, ట్రాఫిక్ నిబంధనల అమలులో ప్రతి వాహనదారుడు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని ఆయన కోరారు.

## సీఎం పర్యటన ఏర్పాట్ల పరిశీలన



చీరాలఆగస్టు 6 వార్త సాక్ష్యం

రాష్ట్ర చేనేత దినోత్సవాన్ని పురస్కరించుకుని శుక్రవారం చీరాల నియోజకవర్గానికి విచ్చేయనున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పర్యటన ఏర్పాట్లను బాపట్ల ఆర్డీవో హరికుమార్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు.సభా వేదికతో పాటు హెలిప్యాడ్ ఏర్పాటు పనులను పరిశీలించిన ఆర్డీవో హరికుమార్, అన్ని ఏర్పాట్లు ప్రణాళికాబద్ధంగా, సమయానికి పూర్తయ్యేలా సంబంధిత శాఖల అధికారులకు పలు సూచనలు చేశారు. ముఖ్యమంత్రి పర్యటనలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ప్రతి అంశాన్ని సమన్వయంతో పూర్తి చేయాలని సిబ్బందిని ఆదేశించారు.హెలిప్యాడ్, సభా ప్రాంగణం, భద్రత, రాకపోకల ఏర్పాట్లను ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ అవసరమైన మార్గదర్శకాలు జారీ చేశారు. ఏర్పాట్లలో నాణ్యత, సమయపాలనకు ప్రాధాన్యం ఇవ్వాలని అధికారులను ఆర్డీవో హరికుమార్ సూచించారు. ఈ పరిశీలనలో బాపట్ల తహసీల్దార్ సలీమా, బాపట్ల మున్సిపల్ డీఈ కృష్ణారెడ్డి, మండల సర్వేయర్ లక్ష్మీనారాయణ తదితర అధికారులు పాల్గొన్నారు.

## ప్రజల్లో విశ్వాసం పెంచడమే కూటమి పాలన లక్ష్యం

చిన్నగంజాం ఆగస్టు 6 వార్త సాక్ష్యం




రాష్ట్ర ప్రభుత్వం రెండేళ్లలో అమలు చేసిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల ఫలాలు ప్రతి కుటుంబానికీ చేరాయని, ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకుంటూ ప్రభుత్వం ముందుకు సాగుతోందని పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన '2 ఏళ్ల నమ్మకం--అభివృద్ధి, సంక్షేమం' కార్యక్రమంలో భాగంగా చిన్నగంజాం మండలంలోని ఎస్టీ కాలనీలో నిర్వహించిన 'ఇంటింటికి తెలుగుదేశం' కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రభుత్వ పనితీరును ప్రజలకు వివరించారు. అనంతరం కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం (కేజీబీవీ)లో రూ.2.46 కోట్లతో నిర్మించిన వసతి గృహం, అదనపు తరగతి గదులు, కంప్యూటర్ రూమ్, బయాలజీ ల్యాబ్‌ను ప్రారంభిoచారు. విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలలకు ఆధునిక సౌకర్యాలు కల్పిస్తూ విద్యారంగాన్ని బలోపేతం చేస్తున్నట్లు తెలిపారు. పర్చూరు నియోజకవర్గంలో పాఠశాలల అభివృద్ధికి కోట్లాది రూపాయలతో మౌలిక వసతులు కల్పిస్తూ, పేద విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని ఎమ్మెల్యే పేర్కొన్నారు.

## ప్రజలకు నాణ్యమైన విద్యుత్ అందించడమే ధ్యేయం



చిన్నగంజాం ఆగస్టు 6 వార్త సాక్ష్యం

రాష్ట్రంలో విద్యుత్ రంగాన్ని బలోపేతం చేసి ప్రజలకు 24 గంటల నాణ్యమైన విద్యుత్ సరఫరా అందించడమే ప్రభుత్వ లక్ష్యమని పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు అన్నారు. గురువారం చిన్నగంజాం మండల కేంద్రంలో రూ.1.80 లక్షల వ్యయంతో నిర్మించిన 33 కేవీ, 11 కేవీ విద్యుత్ లైన్లను ఆయన ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, గత ప్రభుత్వ హయాంలో విద్యుత్ వ్యవస్థ తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొన్నప్పటికీ, ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వం విద్యుత్ రంగాన్ని గాడిలో పెట్టేందుకు ప్రణాళికాబద్ధంగా చర్యలు చేపడుతోందన్నారు. విద్యుత్ మౌలిక వసతుల విస్తరణకు కోట్ల రూపాయలు వెచ్చిస్తూ గ్రామీణ ప్రాంతాల్లోనూ నాణ్యమైన విద్యుత్ సరఫరా అందించేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. ప్రజలకు ఎలాంటి అంతరాయం లేకుండా 24 గంటల విద్యుత్ అందించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు పేర్కొన్నారు.ద

## పాఠశాల పౌష్టికాహార పరిశీలన



ముండ్లమూరు ఆగస్టు 6 వార్త సాక్ష్యం

రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులకు నాణ్యమైన, పౌష్టికాహారం అందించేందుకు ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని జడ్పీ సీఈఓ చిరంజీవి పేర్కొన్నారు. గురువారం ముండ్లమూరు మండలం మారెళ్ల జడ్పీ ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజన పథకాన్ని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు.విద్యార్థులకు అందిస్తున్న భోజనం నాణ్యత, మెనూ అమలు, వంటశాల పరిశుభ్రతను పరిశీలించిన సీఈఓ, విద్యార్థులతో నేరుగా మాట్లాడి భోజనం నాణ్యతపై ఆరా తీశారు. ప్రభుత్వం నిర్దేశించిన ప్రమాణాలకు అనుగుణంగా నాణ్యమైన, పౌష్టికాహారం అందించాలని పాఠశాల సిబ్బందికి సూచించారు. విద్యార్థుల ఆరోగ్యం, పోషకాహారమే రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, మధ్యాహ్న భోజన పథకాన్ని నిబంధనలకు అనుగుణంగా అమలు చేయాలని ఆదేశించారు.ఈ తనిఖీలో విద్యా కమిటీ చైర్మన్ యల్లయ్య, సంబంధిత అధికారులు, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

## చేనేతల పండుగకు స్వాగతం

-ఎమ్మెల్యే మాల కొండయ్య పిలుపు

చీరాలఆగస్టు 6 వార్త సాక్ష్యం



జాతీయ చేనేత దినోత్సవాన్ని పురస్కరించుకొని శుక్రవారం చీరాల నియోజకవర్గానికి విచ్చేయ ు్నన్న రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పర్యటనను విజయవంతం చేయాలని చీరాల ఎమ్మెల్యే మద్దలూరి మాలకొండయ్య ప్రజలకు పిలుపుని చ్చారు.ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ, ముఖ్యమంత్రి పాల్గొనే ప్రజావేదిక కార్యక్రమంలో చేనేత కార్మికులు, మహిళలు, కూటమి నాయకులు, తెలుగుదేశం పార్టీ శ్రేణులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం చేనేత రంగ అభివృద్ధి, చేనేత కుటుంబాల సంక్షేమానికి ప్రాధాన్యం ఇస్తోందని, ముఖ్యమంత్రి పర్యటన చీరాల నియోజకవర్గానికి ఎంతో ప్రాధాన్యమైనదని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని ప్రజలు స్వచ్ఛందంగా భారీ సంఖ్యలో విజయవంతం చేయాలని ఎమ్మెల్యే మద్దలూరి మాలకొండయ్య విజ్ఞప్తి చేశారు.

### ప్రజల ప్రయాణాలకు మెరుగైన సౌకర్యం కల్పించాలని వినతి

పొన్నూరుఆగస్టు 6 వార్త సాక్ష్యం



పొన్నూరు నియోజకవర్గ ప్రజల దీర్ఘకాలిక డిమాండ్ అయిన నిడుబ్రోలు రైల్వే స్టేషన్‌లో పలు ఎక్స్‌ప్రెస్ రైళ్లకు స్టాపేజ్ కల్పించాలని పొన్నూరు ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్ర కేంద్ర రైల్వే శాఖ సహాయ మంత్రి వి. సోమన్నను కోరారు. ఈ మేరకు ఆయనను కలిసి వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్ర మాట్లా డుతూ, పొన్నూరు ప్రాంతానికి చెందిన వేలాది మంది ప్రయాణికులు విజయవాడ, హైదరాబాద్, బెంగళూరు, తిరుపతి, చెన్నై తదితర ప్రధాన నగరాలకు నిడుబ్రోలు రైల్వే స్టేషన్ నుంచే ప్రయాణిస్తారని, అయితే పలు ముఖ్యమైన ఎక్స్‌ప్రెస్ రైళ్లు ఇక్కడ ఆగకపోవడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని మంత్రి దృష్టికి తీసుకెళ్లారు.విక్రమ సింహపురి ఎక్స్‌ప్రెస్, సింహపురి ఎక్స్‌ప్రెస్, శేషాద్రి ఎక్స్‌ప్రెస్, నారాయణాద్రి ఎక్స్‌ప్రెస్, జనశతాబ్ది ఎక్స్‌ప్రెస్ రైళ్లకు నిడుబ్రోలు స్టేషన్‌లో స్టాపేజ్ మంజూరు చేయాలని కోరారు. ఈ సౌకర్యం కల్పిస్తే పొన్నూరు, నిడుబ్రోలు పరిసర ప్రాంతాల ప్రజలకు ఎంతో ప్రయోజనం చేకూరుతుందని, ప్రయాణ సౌలభ్యం మరింత మెరుగుపడుతుందని వివరించారు.ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని నిడుబ్రోలు రైల్వే స్టేషన్‌లో ఈ రైళ్లకు స్టాపేజ్ మంజూరు చేసి త్వరితగతిన చర్యలు తీసుకోవాలని కేంద్ర రైల్వే శాఖ సహాయ మంత్రి వి. సోమన్నను ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్ర విజ్ఞప్తి చేశారు.

## భూ సమీకరణపై రైతులకు అవగాహన



గుంటూరు,ఆగస్టు 6 వార్త సాక్ష్యం

సీఆర్‌డీఏ రెండో విడత భూ సమీకరణ ప్రక్రియను వేగవంతం చేయడంతో పాటు రైతులకు విస్తృతంగా అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ సి.యం. సాయికాంత్ వర్మ అధికారులను ఆదేశించారు. గురువారం సీఆర్‌డీఏ కార్యాలయంలో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన భూ సమీకరణ పురోగతిని పరిశీలించారు. నోటిఫై చేసిన భూములను నిర్ణీత ప్రణాళిక ప్రకారం సమీకరించేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని సూచించారు. భూ సమీకరణ వల్ల రైతులకు కలిగే ప్రయోజనాలను స్పష్టంగా వివరించి, అపోహలు తొలగించేలా అధికారులు గ్రామస్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని చెప్పారు. రికార్డుల్లో నమోదైన భూమి వివరాలు, క్షేత్రస్థాయిలో ఉన్న భూమి వివరాలు సరిపోలిన చోట్ల భూ సమీకరణ ప్రక్రియను ఆలస్యం చేయకుండా పూర్తి చేయాలని ఆదేశించారు. ప్రతి దరఖాస్తును నిబంధనల ప్రకారం పరిశీలించి, అర్హత ఉన్న భూములను సమీకరణలో చేర్చాలని, ఎలాంటి వివాదాలు తలెత్తకుండా రెవెన్యూ, సీఆర్‌డీఏ అధికారులు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ సూచించారు. రైతుల సందేహాలకు వెంటనే సమాధానాలు ఇవ్వడంతో పాటు పారదర్శకంగా ప్రక్రియను నిర్వహించాలని పేర్కొన్నారు. సమావేశంలో సీఆర్‌డీఏ అదనపు కమిషనర్లు ఎ. భార్గవ తేజ, కొల్లాబత్తుల కార్తీక్, జాయింట్ కలెక్టర్ అశుతోష్ శ్రీవాస్తవ, రెవెన్యూ డివిజనల్ అధికారులు, సీఆర్‌డీఏ డిప్యూటీ కలెక్టర్లు, సంబంధిత మండల తహసీల్దార్లు పాల్గొన్నారు.

## లింగ నిర్ధారణ పరీక్షలపై ఉక్కుపాదం



గుంటూరు,ఆగస్టు 6 వార్త సాక్ష్యం

జిల్లాలో గర్భస్థ శిశువుల లింగ నిర్ధారణ పరీక్షలను పూర్తిగా అరికట్టేందుకు వైద్యశాలలు, స్కానింగ్ కేంద్రాలపై ఆకస్మిక తనిఖీలను మరింత ముమ్మరం చేయాలని జిల్లా కలెక్టర్ సి.యం. సాయికాంత్ వర్మ అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్‌లో గర్భస్థ పిండ లింగ నిర్ధారణ నిషేధ చట్టం (పీసీ--పీఎన్‌డీటీ), సహాయక పునరుత్పత్తి సాంకేతికత (ఏఆర్‌టీ) చట్టాల అమలుపై నిర్వహించిన జిల్లా స్థాయి కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. గర్భస్థ శిశువులను రక్షించడం ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని కలెక్టర్ పేర్కొన్నారు. లింగ నిర్ధారణ పరీక్షలు నిర్వహించడం భ్రూణ హత్యలను ప్రోత్సహించడమేనని, ఇటువంటి చట్టవిరుద్ధ కార్యకలాపాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. జిల్లాలోని అన్ని స్కానింగ్ కేంద్రాలు ప్రభుత్వ నిబంధనలను తప్పనిసరిగా పాటించేలా నిరంతర పర్యవేక్షణ చేపట్టాలని సూచించారు. అనుమానాస్పద కేంద్రాలపై ఆకస్మిక తనిఖీలు నిర్వహించి, నిబంధనలు ఉల్లంఘించినట్లయితే చట్టపరమైన చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. కమిటీ సభ్యులు, స్వచ్ఛంద సంస్థలు సమన్వయంతో పనిచేస్తూ గర్భస్థ లింగ నిర్ధారణ పరీక్షలను పూర్తిగా నిర్మూలించేందుకు ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించాలని కోరారు. సమావేశంలో అదనపు జిల్లా న్యాయమూర్తులు నాగరాజు, వెంకటనాగ శ్రీనివాసరావు, జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి డాక్టర్ విజయలక్ష్మి, ఐసీడీఎస్ ప్రాజెక్టు డైరెక్టర్ ప్రసూనతో పాటు కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## వికలాంగులకు చేయూత.. పరిశ్రమలకు గడువు

నరసరావుపేట, ఆగస్టు 6 వార్త సాక్ష్యం

పల్నాడులో సంక్షేమం--పారిశ్రామికాభివృద్ధికి జిల్లా యంత్రాంగం ప్రాధాన్యం ఇస్తోందని జిల్లా కలెక్టర్ కృతిక శుక్లా స్పష్టం చేశారు. వికలాంగులకు ఉచిత ఎలక్ట్రానిక్ చేతులు పంపిణీ చేసి వారికి చేయూతనిచ్చిన ఆమె, మరోవైపు సిమెంట్ పరిశ్రమల ప్రతినిధులతో సమీక్ష నిర్వహించి పెండింగ్ ప్రాజెక్టులను ఆరు నెలల్లో ప్రారంభించాలని ఆదేశిం చారు. పల్నాడు జిల్లాలో ఒకవైపు వికలాంగుల సంక్షేమానికి చేయూతనిస్తూ ఉచిత ఎలక్ట్రానిక్ చేతుల పంపిణీ చేపట్టగా, మరోవైపు పారిశ్రామిక ప్రాజెక్టులను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ కృతిక శుక్లా అధికారులకు, పరిశ్రమల ప్రతినిధులకు దిశానిర్దేశం చేశారు. గురువారం విభిన్న ప్రతిభావ ంతులు, హిజ్రాలు, వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో రామిరెడ్డిపేటలోని రాధా సుందర కళ్యాణ మండపంలో ప్రాణదానం ట్రస్ట్, ఇనాలి ఫౌండేషన్, పూణే రోటరీ సహకారంతో నిర్వహించిన ఉచిత ఎలక్ట్రానిక్ చేతుల పంపిణీ శిబిరంలో పాల్గొని లబ్ధిదారులకు కృత్రిమ చేతులు అందజేశారు.



చేతులు కోల్పోయిన వికలా ంగులకు నూతన జీవితాన్ని అందించే ఈ సేవలు అభినంద నీయమని, మరిన్ని స్వచ్ఛంద సంస్థలు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. రెండు రోజుల శిబిరంలో 200 మందికి కృత్రిమ ఎలక్ట్రానిక్ చేతులు అమర్చనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. అనంతరం భూసేకరణ, మైనింగ్ లీజులు పూర్తయిన సిమెంట్ పరిశ్రమల ప్రాజెక్టుల పురోగతిపై అంబుజా సిమెంట్స్, ఎమామి సిమెంట్స్, సంఘీ సిమెంట్స్, మై హోమ్ ఇండస్ట్రీస్ ప్రతినిధులు, సంబంధిత శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించారు. జిల్లాలో పారిశ్రామికాభివృద్ధికి ప్రాధాన్యం ఇస్తూ పెండింగ్‌లో ఉన్న ప్రాజెక్టులను వచ్చే ఆరు నెలల్లో ప్రారంభించాలని పరిశ్రమలను ఆదేశించారు. పెట్టుబడులు, ఉపాధి అవకాశాలు పెరిగేలా నిర్ణీత గడువులో పనులు పూర్తి చేయాలని సూచించారు.

## హామీ లేకున్నా.. హృదయాన్ని తాకే నిర్ణయం

-'నేతన్న సేవలో'తో చేనేత కుటుంబాలకు ఏడాదికి రూ.25 వేల చేయూత

-జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా సీఎం చంద్రబాబు చేతుల మీదుగా నేడు ప్రారంభం

బాపట్ల /చీరాల ఆగస్టు 6 వార్త సాక్ష్యం

ఎన్నికల మేనిఫెస్టోలో హామీ ఇవ్వకపోయినా... చేనేత కుటుంబాల ఆర్థిక భద్రతే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం మరో కీలక సంక్షేమ కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. అర్హులైన చేనేత కుటుంబాలకు ప్రతి ఏడాది రూ. 25 వేల చొప్పున ఆర్థిక సాయం అందించే 'నేతన్న సేవలో' పథకాన్ని జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రారంభిం చనున్నారు. చేనేతల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని రాష్ట్ర చేనేత, జౌళి శాఖ మంత్రి ఎస్. సవిత వెల్లడించారు. ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడం ఒక బాధ్యత అయితే... హామీ ఇవ్వకపోయినా ప్రజల అవసరాలను గుర్తించి కొత్త సంక్షేమ కార్యక్రమాలను ప్రవేశపెట్టడం బాధ్యతాయుత పాలనకు నిదర్శనం. అదే కోణంలో చేనేత కుటుంబాల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన 'నేతన్న సేవలో' పథకం ఇప్పుడు రాష్ట్రవ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది. చేనేత కార్మికుల జీవనోపాధిని బలోపేతం చేయాలనే లక్ష్యంతో రూపొందించిన ఈ పథకం ద్వారా అర్హులైన ప్రతి చేనేత కుటుంబానికి ప్రతి సంవత్సరం రూ. 25 వేల ఆర్థిక సహాయం అందించనున్నారు. రాష్ట్ర చేనేత, జౌళి శాఖ మంత్రి ఎస్. సవిత గురువారం చీరాలలో విలేకరులతో మాట్లాడుతూ ఈ విషయాన్ని వెల్లడించారు. చేనేతల సంక్షేమం కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు చేనేత కుటుంబాల కష్టాలను గుర్తించి ఈ నిర్ణయం తీసుకు న్నారని ఆమె తెలిపారు. ఎన్నికల మేనిఫెస్టోలో ఈ పథకానికి సంబం ధించిన హామీ లేకపోయినా, నేతన్నలు గౌరవప్రదమైన జీవితం గడపాలనే సంకల్పంతో ప్రభు త్వం ఈ పథకాన్ని ప్రవేశపెట్టిందని స్పష్టం చేశారు. మంత్రి సవిత మాట్లాడుతూ, చేనేత రంగం రాష్ట్ర సాంస్కృతిక వారసత్వానికి ప్రతీక అని పేర్కొన్నారు. వేలాది కుటుంబాలకు ఉపాధి కల్పిస్తున్న ఈ రంగాన్ని బలోపేతం చేయడం ప్రభుత్వ బాధ్యతగా భావిస్తున్నా మన్నారు. మార్కెట్‌లో పెరుగుతున్న పోటీ, ముడి సరుకు ధరల పెరుగుదల, ఉత్పత్తి వ్యయాల భారం, విక్రయాల్లో ఎదురవుతున్న ఇబ్బందుల కారణంగా అనేక మంది నేతన్నలు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, అలాంటి పరిస్థితుల్లో 'నేతన్న సేవలో' పథకం వారికి పెద్ద అండగా నిలుస్తుందని ఆమె వివరించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పాలనలో చేనేత రంగానికి ఎప్పుడూ ప్రత్యేక ప్రాధాన్యం లభించిందని మంత్రి గుర్తు చేశారు. 2014 నుంచి 2019 మధ్య కాలంలో చేనేతల అభ్యున్నతి కోసం పలు సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు అమలు చేశారని, చేనేత సహకార సంఘాల బలోపేతం, మార్కెటింగ్ అవకాశాల విస్తరణ, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం అందుబాటులోకి తేవడం వంటి అనేక చర్యలు చేపట్టారని తెలిపారు. ప్రస్తుతం కూడా అదే దృక్పథంతో ప్రభుత్వం ముందుకు సాగు తోందని పేర్కొన్నారు. చేనేత కుటుంబాలకు ప్రభుత్వం ఇప్పటికే అమలు చేస్తున్న పలు సంక్షేమ కార్యక్రమాలను కూడా మంత్రి వివరించారు. అర్హులైన 50 సంవత్సరాలు నిండిన నేతన్నలకు నెలకు రూ.4 వేల సామాజిక భద్రత పెన్షన్ అందజేస్తున్నామని తెలిపారు. అలాగే సంప్రదాయ మగ్గాలపై పనిచేసే చేనేత కార్మికులకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, మర మగ్గం (పవర్‌లూమ్) ఆధారంగా పనిచేసే నేతన్నలకు 500 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందిస్తున్నామని వెల్లడించారు. ఇప్పుడు ఈ సంక్షేమ కార్యక్రమాలకు అదనంగా ప్రతి సంవత్సరం రూ. 25 వేల ఆర్థిక సహాయం అందించడం ద్వారా చేనేత కుటుంబాలకు మరింత ఆర్థిక భరోసా కల్పిస్తున్నామని చెప్పారు. జాతీయ చేనేత దినోత్సవాన్ని పురస్కరించుకుని చీరాలలో నిర్వహిస్తున్న రాష్ట్రస్థాయి వేడుకలకు ప్రభుత్వం ప్రత్యేక ఏర్పాట్లు చేసింది. ఈ కార్యక్రమంలో ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు పాల్గొని 'నేతన్న సేవలో' పథకాన్ని అధికారికంగా ప్రారంభి చనున్నారు. వేలాది మంది చేనేత కార్మికులు, సహకార సంఘాల ప్రతినిధులు, ప్రజాప్రతినిధులు ఈ కార్యక్ర మానికి హాజరుకానున్నారు. వేడుకల ఏర్పాట్లను రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్, స్థానిక ఎమ్మెల్యే



మద్దులూరు మాలకొం దయ్యతో కలిసి మంత్రి సవిత గురువారం పరిశీలిం చారు. సభా ప్రాంగణం, వేదిక, పార్కింగ్, ట్రాఫిక్ నిర్వ హణ, తాగునీరు, వైద్య సదుపాయాలు, భద్రతా ఏర్పా ట్లపై అధికారులకు పలు సూచనలు చేశారు. కార్యక్ర మానికి భారీగా ప్రజలు హాజరయ్యే అవకాశం ఉన్నందున ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని శాఖలు సమన్వ యంతో పనిచేయాలని ఆదేశిం చారు. వీఐపీ, వీవీఐపీ గ్యాలరీల ఏర్పాటుతో పాటు చేనేత కార్మికులకు ప్రత్యేక సీటింగ్ సౌకర్యాలు కల్పించాలని సూచించారు. జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్, చేనేత మరియు జౌళి శాఖ ఉన్నతాధికారులు, పోలీసు అధికా రులు, ప్రజాప్రతి నిధులు, కూటమి నాయకులు కార్యక్రమ ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేనేత దినోత్సవాన్ని కేవలం ఒక అధికారిక కార్యక్రమంగా కాకుండా, చేనేత రంగానికి నూతన ఉత్సాహాన్ని నింపే వేదికగా నిర్వహించాలని లక్ష్యంగా పెట్టుకుంది.చేనేత అనేది కేవలం ఒక వృత్తి మాత్రమే కాదు... భారతీయ సంస్కృతి, సంప్రదాయం, కళాత్మ కతకు ప్రతీక. అలాంటి రంగాన్ని కాపాడుకోవడం ప్రభుత్వంతో పాటు సమాజం బాధ్యత కూడా. 'నేతన్న సేవలో' పథకం ద్వారా ప్రభుత్వం చేనేత కుటుంబాలకు ఆర్థిక అండ అందించడమే కాకుండా, ఈ రంగంపై తన నిబద్ధతను మరోసారి చాటిచెప్పింది. చేనేత కార్మికుల జీవితాల్లో వెలుగులు నింపే ఈ పథకం భవిష్యత్తులో మరింత విస్తరించి, రాష్ట్ర చేనేత రంగ అభివృద్ధికి బలమైన పునాది అవుతుందనే ఆశాభావం వ్యక్తమవుతోంది.

VARTHAA SAKSHAMU
వార్త సాక్ష్యం తెలుగు దిన పత్రిక
Editor : SAGINALA RAVI KUMAR



# బిజినెస్

## శ్రీవారి భక్తులకు శుభవార్త.. తిరుపతికి ఎయిరిండియా ఎక్స్‌ప్రెస్ కొత్త విమానాలు



తెలుగు రాష్ట్రాల విమాన ప్రయాణికులకు, ముఖ్యంగా తిరుమల శ్రీవారి దర్శనానికి వెళ్లే భక్తులకు టాటా గ్రూప్‌కు చెందిన ఎయిరిండియా ఎక్స్‌ప్రెస్ ఒక తీపి కబురు అందించింది. దేశీయంగా తమ నెట్‌వర్క్‌ను వేగంగా విస్తరిస్తున్న ఈ బడ్జెట్ విమానయాన సంస్థ, తిరుపతి సహా ఆరు కొత్త నగరాలకు విమాన సర్వీసులను ప్రారంభించనున్నట్లు ప్రకటించింది. ఈ కొత్త సర్వీసులు సెప్టెంబర్ 1 నుంచి ప్రారంభం కానున్నాయని స్పష్టం చేసింది. ఈ నిర్ణయంతో హైదరాబాద్, ఢిల్లీ, ముంబై వంటి ప్రధాన నగరాల నుంచి తిరుపతికి నేరుగా విమాన ప్రయాణం మరింత సులభతరం కానుంది. ఎయిరిండియా ఎక్స్‌ప్రెస్ తాజాగా ప్రకటించిన ఆరు గమ్యస్థానాల్లో తిరుపతితో పాటు ఔరంగాబాద్, కోయంబత్తూర్, జామ్‌నగర్, జోధ్‌పూర్, మదురై నగరాలు ఉన్నాయి. ఈ నగరాలను చెన్నై, ఢిల్లీ, హైదరాబాద్, ముంబై వంటి కీలకమైన మెట్రో నగరాలతో అనుసంధానించనున్నట్లు సంస్థ ఒక ప్రకటనలో తెలిపింది. తక్కువ ఖర్చుతో కూడిన ప్రత్యక్ష విమాన సేవలను అందించడం, ప్రయాణ సమయాన్ని తగ్గించడం ఈ విస్తరణ ముఖ్య ఉద్దేశమని పేర్కొంది. ఈ కొత్త కనెక్టివిటీ ద్వారా ముఖ్యమైన వ్యాపార, పారిశ్రామిక, పర్యాటక, సాంస్కృతిక కేంద్రాలకు రాకపోకలు మరింత సౌకర్యవంతంగా మారనున్నాయి. ఈ తాజా విస్తరణతో ఎయిరిండియా ఎక్స్‌ప్రెస్ నెట్‌వర్క్ దేశీయంగా 48 గమ్యస్థానాలకు చేరుకుంటుంది. ఇప్పటికే అంతర్జాతీయంగా 16 దేశాలకు సేవలు అందిస్తున్న ఈ సంస్థ, రోజుకు 500కు పైగా విమానాలను నడుపుతోంది. ప్రస్తుతం ఈ ఎయిర్‌లైన్స్ వద్ద 100కు పైగా విమానాలు అందుబాటులో ఉన్నాయి.

## ఫోన్‌పేలో కొత్త సర్వీస్.. ఫిక్స్‌డ్ డిపాజిట్, ఆర్‌డీ సేవలు ప్రారంభం




ఫోన్‌పే తన వినియోగదారులకు మరో కొత్త ఆర్థిక సేవను అందుబాటులోకి తీసుకొచ్చింది. ప్రముఖ బ్యాంకులు, ఎన్‌బీఎఫ్‌సీల భాగస్వామ్యంతో ఫిక్స్‌డ్ డిపాజిట్ (ఎఫ్‌డీ) సేవలను ప్రారంభించింది. అదే సమయంలో 'శివాలిక్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్'తో కలిసి రోజుకు రూ.100 నుంచే పొదుపు చేసే డైలీ రికరింగ్ డిపాజిట్ (డైలీ ఆర్‌డీ) సదుపాయాన్ని కూడా అందుబాటులోకి తెచ్చింది.ఫోన్‌పే యాప్‌లోనే వివిధ బ్యాంకుల ఎఫ్‌డీలను పరిశీలించి, పోల్చి, వెంటనే బుక్ చేసుకునే అవకాశం కల్పించింది. భాగస్వామ్య బ్యాంకుల్లో చేసిన ఎఫ్‌డీలకు ఆర్‌బీఐ నిబంధనల ప్రకారం 'డిపాజిట్ ఇన్సూరెన్స్ అండ్ క్రెడిట్ గ్యారంటీ కార్పొరేషన్' (డీఐసీజీసీ) నుంచి రూ.5 లక్షల వరకు బీమా రక్షణ ఉంటుంది.కొత్తగా తీసుకొచ్చిన డైలీ ఆర్‌డీ ద్వారా రోజుకు రూ.100 నుంచి రూ.1,000 వరకు ఆటోమేటిక్‌గా పొదుపు చేయొచ్చు. యూపీఐ ఆటోపే ద్వారా ప్రతి రోజు నిర్ణయించిన మొత్తం జమ అవుతుంది. ఏడు రోజుల తర్వాత అవసరమైతే డబ్బు ఉపసంహరించుకోవచ్చు. వరుసగా 15 రోజుల పాటు చెల్లింపులు జరగకపోయినా ఎలాంటి జరిమానా ఉండదని ఫోన్‌పే తెలిపింది. అవసరమైతే ఎప్పుడైనా ఆటోపేను నిలిపివేసే అవకాశం కూడా ఉంది. ఫోన్‌పే హోమ్ స్క్రీన్‌లోని మ్యూచువల్ ఫండ్స్ అండ్ డిపాజిట్ విభాగంలోకి వెళ్లి ఎఫ్‌డీ లేదా డైలీ ఆర్‌డీని ఎంపిక చేసుకోవచ్చు. అనంతరం బ్యాంకు, కాలపరిమితి, పెట్టుబడి మొత్తాన్ని ఎంచుకుని పాన్, ఆధార్‌తో డిజిటల్ ధ్రువీకరణ పూర్తి చేయాలి. తర్వాత యూపీఐ లేదా నెట్‌బ్యాంకింగ్ ద్వారా చెల్లింపు చేసి డిపాజిట్‌ను ప్రారంభించవచ్చు.

## కొత్త హంగులతో టాటా నెక్సాన్.. కామో ఎడిషన్ విడుదల



టాటా మోటార్స్ భారత మార్కెట్‌లో నెక్సాన్ కామో ఎడిషన్‌ను విడుదల చేసింది. ప్రారంభ ఎక్స్‌షోరూమ్ ధరను రూ.9.99 లక్షలుగా నిర్ణయించింది. పరిమిత కాలం పాటు మాత్రమే ఈ స్పెషల్ ఎడిషన్ అందుబాటులో ఉండనుంది. క్రియేటివ్, అంతకంటే పై వేరియంట్ల ఆధారంగా దీన్ని తీసుకొచ్చింది. పెట్రోల్, డీజిల్, సీఎన్‌జీ ఇంజిన్ ఎంపికలు యథాతథంగా కొనసాగించగా.. డిజైన్, టెక్నాలజీలో కొన్ని మార్పులు చేసింది. స్పెషల్ ఎడిషన్‌లో మున్నార్ మిస్ట్, కూర్గ్ క్లౌడ్ అనే రెండు కొత్త రంగులు అందిస్తోంది. ముందు ఫెండర్లపై కామో బ్యాడ్జింగ్ ఇచ్చి ప్రత్యేక గుర్తింపును కల్పించింది. లోపల ముందు సీట్ల హెడ్‌రెస్ట్‌లపై కామో పెర్ఫొరేషన్ డిజైన్ కనిపిస్తుంది. ఈ ఎడిషన్‌లో ప్రధాన ఆకర్షణ 12.3 అంగుళాల హార్మన్ టచ్‌స్క్రీన్ ఇన్ఫోటైన్‌మెంట్ సిస్టమ్. సాధారణ మోడల్‌లో ఉన్న 10.25 అంగుళాల స్క్రీన్ స్థానంలో దీన్ని అమర్చింది. 10.25 అంగుళాల డిజిటల్ ఇన్‌స్ట్రుమెంట్ క్లస్టర్ మాత్రం యథావిధిగా కొనసాగుతోంది. 360 డిగ్రీల కెమెరాతో అనుసంధానమైన ఇన్‌బిల్ట్ డ్యాష్‌క్యామ్‌ను కూడా అందించింది. ప్రయాణాల రికార్డింగ్‌కు ఇది ఉపయోగపడుతుందని కంపెనీ తెలిపింది. వేరియంట్‌ను బట్టి పానోరమిక్ సన్‌రూఫ్, వెంటిలేటెడ్ ఫ్రంట్ సీట్లు, జేబీఎల్ 9-స్పీకర్ ఆడియో సిస్టమ్, వైర్‌లెస్ ఆండ్రాయిడ్ ఆటో, యాపిల్ కార్‌ప్లే, వైర్‌లెస్ ఛార్జర్, కనెక్టెడ్ కార్ టెక్నాలజీ వంటి ఫీచర్లు ఉన్నాయి. టాప్ వేరియంట్లలో 360 డిగ్రీల కెమెరా, బ్లైండ్ వ్యూ మానిటరింగ్, అడ్వాన్స్‌డ్ డ్రైవర్ అసిస్టెన్స్ సిస్టమ్స్ (ఏడీఏఎస్) కూడా లభిస్తాయి. 1.2 లీటర్ టర్బో పెట్రోల్ ఇంజిన్ 120 హెచ్‌పీ శక్తి, 170 ఎన్‌ఎం టార్క్ అందిస్తుంది. 1.5 లీటర్ డీజిల్ ఇంజిన్ 115 హెచ్‌పీ, 260 ఎన్‌ఎం టార్క్ ఉత్పత్తి చేస్తుంది. సీఎన్‌జీ వెర్షన్ 100 హెచ్‌పీ శక్తి, 170 ఎన్‌ఎం టార్క్ ఇస్తుంది. 6-స్పీడ్ మాన్యువల్, ఏఎంటీ, 7-స్పీడ్ డ్యూయల్ క్లచ్ ఆటోమేటిక్ గేర్‌బాక్స్ ఆప్షన్స్ ఉన్నాయి.

## గిల్‌కు రెండుసార్లు గాయం

## తొలి టెస్టుకు ముందు భారత శిబిరంలో టెన్షన్



శ్రీలంకతో మూడు రోజుల వార్మప్ మ్యాచ్‌కు ముందు భారత టెస్టు జట్టుకు స్వల్ప ఆందోళన ఎదురైంది. కొలంబోలో గురువారం జరిగిన ప్రాక్టీస్‌లో కెప్టెన్ శుభ్‌మన్ గిల్ కుడి చేతికి రెండుసార్లు గాయమైంది. అయితే ప్రాథమిక పరీక్షల్లో అది అంత తీవ్రమైనదేమీ కాదని తేలడంతో జట్టు ఊపిరి పీల్చుకుంది. మొదట నెట్ ప్రాక్టీస్‌లో ఫాస్ట్ బౌలర్ గుర్నూర్ బ్రార్ బంతి గిల్ కుడి బొటనవేలికి బలంగా తాకింది. వెంటనే వైద్య సిబ్బంది వచ్చి చికిత్స అందించారు. బొటనవేలికి బ్యాండేజ్ వేసిన తర్వాత గిల్ మళ్లీ బ్యాటింగ్‌కు దిగారు. ఆ తర్వాత స్పిన్ బౌలర్లను కూడా ఎదుర్కొంటూ సాధన కొనసాగించారు. అక్కడితో ఇబ్బంది ముగియలేదు. తర్వాత స్లిప్ క్యాచింగ్ ప్రాక్టీస్‌లో మరోసారి కుడి చేతికి బంతి బలంగా తాకింది. దీంతో కొద్దిసేపు సాధన ఆపి ఐస్ ప్యాక్ పెట్టుకున్నారు. అనంతరం మళ్లీ ప్రాక్టీస్ పూర్తి చేశారు. ఎలాంటి ఫ్రాక్చర్ లేదని వైద్య బృందం స్పష్టం చేసినట్లు సమాచారం. ఆగస్టు 15 నుంచి గాలే వేదికగా తొలి టెస్టు ప్రారంభం కానున్న వేళ ఈ ఘటన భారత జట్టులో కాస్త ఆందోళన కలిగించింది. ఇప్పటికే గాయాల కారణంగా సిరీస్‌కు బుమ్రా దూరమయ్యాడు. వాషింగ్టన్ సుందర్, హర్షిత్ రాణా కూడా అందుబాటులో లేరు. సాయి సుదర్శన్ కాలివేలు గాయం నుంచి కోలుకుంటూ బెంగళూరులోనే ఉన్నాడు. ఈ పరిస్థితుల్లో గిల్ పూర్తిస్థాయిలో ఫిట్‌గా ఉండటం జట్టుకు ఎంతో కీలకం. వార్మప్ మ్యాచ్‌లో గిల్ బరిలోకి దిగే అవకాశమే ఉన్నా.. ఫీల్డింగ్ సమయంలో అతనిపై ప్రత్యేక జాగ్రత్తలు తీసుకునే అవకాశం కనిపిస్తోంది. ఇటీవల టెస్టుల్లో అద్భుత ఫామ్‌లో ఉన్న గిల్.. గత 10 మ్యాచుల్లో 1,109 పరుగులు చేసి ఆరు సెంచరీలు నమోదు చేశారు. శ్రీలంక పిచ్‌లకు అలవాటు పడేందుకు ఈ వార్మప్ మ్యాచ్ అతనికి కీలకంగా మారనుంది.

## మ్యాచ్ జరుగుతుండగా పిడుగుపాటుకు ఫుట్‌బాల్ ఆటగాడి మృతి



థాయ్‌లాండ్‌లో ఫుట్‌బాల్ మ్యాచ్ ఆడుతుండగా పిడుగుపడటంతో 24 ఏళ్ల సోఫ్వాన్ అవే అనే యువ ఆటగాడు ప్రాణాలు కోల్పోయాడు. మంగళవారం దక్షిణ థాయ్‌లాండ్‌లో జరిగిన ఈ దుర్ఘటనలో మరో 12 మంది ఆటగాళ్లు కూడా గాయపడ్డారు. ఈ ఘటనకు సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ కావడంతో నిర్వాహకులపై తీవ్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. వివరాల్లోకి వెళితే.. గోలోక్ ఎఫ్ఏ కప్ అనే స్థానిక టోర్నమెంట్‌లో భాగంగా సోఫ్వాన్ అవే ఆడుతున్న శామ్‌కోల్ట్స్ జట్టు, అబూ ఎక్స్ నాంగ్ సిరిన్ జట్టు మధ్య మ్యాచ్ జరుగుతోంది. వర్షం పడుతున్నా ఆట కొనసాగుతుండగా, ఒక్కసారిగా పెద్ద శబ్దంతో మైదానంలో పిడుగుపడింది. పిడుగుపాటుకు సోఫ్వాన్ నేలపై కుప్పకూలిపోయాడు. వెంటనే సహచర ఆటగాళ్లు, సిబ్బంది అతని వద్దకు పరుగెత్తారు. కానీ, అప్పటికే అతను కదలిక లేకుండా పడి ఉన్నాడు. ఈ ఘటనపై స్థానిక పోలీస్ చీఫ్ థున్ సిరిఖుంత్ మాట్లాడుతూ.. "సంఘటనా స్థలంలో అత్యవసర వైద్య బృందాలు అతడిని కాపాడేందుకు అన్ని విధాలా ప్రయత్నించాయి. కానీ, తీవ్రమైన గాయాల కారణంగా సోఫ్వాన్ ప్రాణాలు నిలవలేదు" అని తెలిపారు. మలేషియాకు చెందిన 'బెర్నామా' న్యూస్ ఏజెన్సీ ఈ విషయాన్ని రిపోర్ట్ చేసింది. థాయ్‌లాండ్ ఫుట్‌బాల్ అసోసియేషన్ కూడా సోఫ్వాన్ మృతి పట్ల తీవ్ర సంతాపం ప్రకటించింది. "ఈ విషాద సమయంలో అతని కుటుంబానికి, క్లబ్‌కు మా ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నాం" అని తన ప్రకటనలో పేర్కొంది. ఈ ఘటన తర్వాత, ప్రతికూల వాతావరణంలో మ్యాచ్ నిర్వహించడంపై సోషల్ మీడియాలో తీవ్ర విమర్శలు వెల్లువెత్తాయి. "తుపాను వాతావరణంలో మ్యాచ్‌లను ఆపడం తప్పనిసరి చేయాలి" అని ఒకరు కామెంట్ చేయగా, "నిర్వాహకులదే బాధ్యత, మరిన్ని జాగ్రత్తలు తీసుకోవాలి" అని మరొకరు అభిప్రాయపడ్డారు. 'ది ఇండిపెండెంట్' కథనం ప్రకారం.. థాయ్‌లాండ్‌లో పిడుగుపాటు మరణాలు సాధారణమే. వ్యాధుల నియంత్రణ విభాగం డేటా ప్రకారం 2020 నుంచి 2024 మధ్య దేశవ్యాప్తంగా 283 మంది పిడుగుపాటుకు గురయ్యారని, వారిలో చాలామంది అక్కడికక్కడే మరణించారని ఆ కథనం పేర్కొంది.

# స్పోర్ట్స్

## భారత మహిళల దక్షిణాఫ్రికా పర్యటనలో మార్పులు.. కొత్తగా టీ20 సిరీస్ ఖరారు



భారత మహిళల క్రికెట్ జట్టు డిసెంబర్ 2026లో చేపట్టనున్న దక్షిణాఫ్రికా పర్యటనకు సంబంధించి కీలకమైన మార్పు చోటుచేసుకుంది. ముందుగా ఖరారైన షెడ్యూల్‌కు అదనంగా మూడు మ్యాచ్‌ల టీ20 సిరీస్‌ను జోడించినట్లు క్రికెట్ సౌతాఫ్రికా (సీఎస్ఏ) అధికారికంగా ప్రకటించింది. 2027 ఫిబ్రవరిలో శ్రీలంక వేదికగా జరగనున్న తొలి ఐసీసీ ఉమెన్స్ ఛాంపియన్స్ ట్రోఫీకి జట్లను సన్నద్ధం చేసే లక్ష్యంతో ఈ టీ20 సిరీస్‌ను చేర్చినట్లు సీఎస్ఏ స్పష్టం చేసింది. ఈ పర్యటన డిసెంబర్ 9 నుంచి 30 వరకు జరగనుంది. ఈ మార్పుతో, పర్యటన చివర్లో టీ20 సిరీస్ నిర్వహించనున్నారు. డిసెంబర్ 26న బెనోనిలోని విల్లోమూర్ పార్క్‌లో పండుగ వాతావరణంలో 'బాక్సింగ్ డే' టీ20 మ్యాచ్ జరగనుంది. మిగిలిన రెండు టీ20 మ్యాచ్‌లు డిసెంబర్ 29, 30 తేదీలలో పోచెఫ్‌స్ట్రూమ్‌లోని ఎన్‌డబ్ల్యూసీ ఓవల్‌లో జరుగుతాయి.ఈ పర్యటన తొలుత డిసెంబర్ 9 నుంచి 12 వరకు గెబెర్హాలోని సెయింట్ జార్జ్ పార్క్‌లో ఏకైక టెస్టు మ్యాచ్‌తో ప్రారంభమవుతుంది. ఈ టెస్టు అనంతరం ఇరు జట్ల మధ్య మూడు మ్యాచ్‌ల వన్డే సిరీస్ జరగనుంది. ఈ వన్డేలు ఐసీసీ ఉమెన్స్ ఛాంపియన్‌షిప్ (×ఔజ)లో భాగం. డిసెంబర్ 16 నుంచి 22 వరకు పార్ల్, కేప్ టౌన్, బ్లూమ్‌ఫోంటెయిన్ నగరాలు ఈ వన్డే మ్యాచ్‌లకు ఆతిథ్యం ఇస్తాయి. ఈ సవరించిన షెడ్యూల్‌పై క్రికెట్ సౌతాఫ్రికా సీఈఓ ఫోలెట్సీ మొసెకీ హర్షం వ్యక్తం చేశారు. "భారత పర్యటనకు టీ20 సిరీస్‌ను జోడించడం సంతోషంగా ఉంది. పండుగ సీజన్‌లో జరిగే ఈ మ్యాచ్‌లు, వచ్చే ఏడాది ఛాంపియన్స్ ట్రోఫీకి మా ప్రోటీస్ మహిళల జట్టు సన్నద్ధతకు ఎంతగానో ఉపయోగపడతాయి. ప్రపంచ క్రికెట్‌లో భారత్ అత్యంత బలమైన జట్లలో ఒకటి. అలాంటి జట్టుతో మూడు ఫార్మాట్లలో తలపడటం మాకు విలువైన అనుభవాన్ని ఇస్తుంది," అని ఆయన పేర్కొన్నారు. ఈ ఏడాది ఏప్రిల్‌లో టీ20 ప్రపంచకప్ సన్నాహాల్లో భాగంగా భారత మహిళల జట్టు దక్షిణాఫ్రికాలో ఐదు టీ20ల సిరీస్‌లో పాల్గొంది. అయితే, ఆ సిరీస్‌ను 1-4 తేడాతో కోల్పోయింది. ఇప్పుడు ఈ కొత్త సిరీస్‌తో ఆ ఓటమికి బదులు తీర్చుకునే అవకాశం భారత జట్టుకు లభించింది.

వార్త సాక్ష్యం
శుక్రవారం 7 ఆగష్టు 2026

# ‘దిష్టంతా పోవాలే’ నాని ఒక్క డైలాగ్‌తో దద్దరిల్లిన ‘ప్యారడైజ్’ టీజర్

టాలీవుడ్ హీరో నాని, దర్శకుడు శ్రీకాంత్ ఓదెల కాంబినేషన్‌లో తెరకెక్కుతున్న ‘ది ప్యారడైజ్’ సినిమా నుంచి అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న టీజర్ విడుదలైంది. షూటింగ్ చివరి దశకు చేరుకున్న వేళ వచ్చిన ఈ టీజర్ సోషల్ మీడియాలో మంచి స్పందన అందుకుంటోంది. టీజర్‌లో నాని ఇప్పటివరకు కనిపించని మాస్ లుక్‌లో కనిపించారు. యాక్షన్ సన్నివేశాలు సినిమాపై అంచనాలను మరింత పెంచేలా ఉన్నాయి. చేతి నిండా బ్లేడ్లు పట్టుకుని కనిపించే సన్నివేశం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ‘దిష్టంతా పోవాలే’ అంటూ నాని చెప్పిన డైలాగ్ అభిమానులను బాగా ఆకట్టుకుంటోంది. టీజర్‌కు అనిరుధ్ అందించిన నేపథ్య సంగీతం మరో హైలెట్‌గా నిలిచింది. ప్రతి యాక్షన్ సీన్‌కు తగ్గట్టుగా వచ్చిన బీజీఎం టీజర్‌కు మరింత బలం తీసుకొచ్చింది. విజువల్స్ కూడా ఆకట్టుకునేలా ఉన్నాయి. ఈ సినిమాలో నాని సరసన కాయాదు లోహర్ కథానాయికగా నటిస్తున్నారు. టీజర్‌కు వస్తున్న స్పందనతో సినిమాపై అంచనాలు మరింత పెరిగాయి. ‘ది ప్యారడైజ్’ వచ్చే నెల 24న ప్రపంచవ్యాప్తంగా ప్రేక్షకుల ముందుకు రానుంది.






# ‘కొరియన్ కనకరాజు’లో వరుణ్ కొత్త రూపం

## ఇప్పటివరకు చూడని పాత్ర అంటున్న హీరో







వరుణ్ తేజ్ కథానాయకుడిగా మేర్లపాక గాంధీ తెరకెక్కించిన హారర్ కామెడీ ‘కొరియన్ కనకరాజు’ ఆగస్టు 7న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సందర్భంగా సినిమా గురించి వరుణ్ తేజ్ ఆసక్తికర విషయాలు పంచుకున్నాడు. కడుపుబ్బా నవ్వించే పూర్తి వినోదాత్మక చిత్రంగా ఈ సినిమా ప్రేక్షకులను అలరిస్తుందని ఆయన ధీమా వ్యక్తం చేశాడు. మంచి వినోదాత్మక సినిమా చేయాలన్న ఆలోచన చాలా రోజులుగా ఉందని వరుణ్ చెప్పాడు. కొవిడ్ తర్వాత ఎక్కువగా సీరియస్, యాక్షన్ కథలే వచ్చాయని, అలాంటి సమయంలో మేర్లపాక గాంధీ చెప్పిన ఈ కథ తనకు బాగా నచ్చిందన్నాడు. కథ విన్నప్పుడల్లా తాను కూడా ప్రేక్షకుడిలాగే ఆలోచిస్తానని చెప్పాడు. హీరోలు అన్ని రకాల పాత్రలు చేయాలని తాను నమ్ముతానని వరుణ్ తెలిపాడు. పొడవుగా ఉండే హీరోలకు కామెడీ సరిపోదనే అభిప్రాయం సరికాదన్నాడు. పాత్రను బాగా రాస్తే కామెడీ సహజంగానే పండుతుందని చెప్పాడు. ఈ సినిమాలో నవ్వులతో పాటు యాక్షన్ కూడా ప్రేక్షకులను ఆకట్టుకుంటుందని వెల్లడించాడు. సినిమా ప్రచార కార్యక్రమాలు కూడా కొత్తగా ఉండాలని భావించామని వరుణ్ చెప్పాడు. అందుకే సినిమా స్వభావానికి తగ్గట్టే ప్రమోషన్స్ నిర్వహించినట్లు తెలిపాడు. నటుడు సత్యతో తనది మంచి అనుబంధమని, ఇద్దరి మధ్య వచ్చే సన్నివేశాలు ప్రేక్షకులను బాగా నవ్విస్తాయని అన్నాడు. సత్యలో గొప్ప నటుడు కూడా ఉన్నాడని ప్రశంసించాడు. కథానాయిక రితికా నాయక్ ఈ సినిమా కోసం ఎంతో కష్టపడిందని చెప్పాడు. ఈ సినిమా కోసం కొరియన్ భాష కూడా నేర్చుకున్నట్లు వరుణ్ వెల్లడించాడు. కొత్త విషయాలు నేర్చుకోవడం తనకు ఎప్పుడూ ఇష్టమేనని చెప్పాడు. ఒకే సినిమాలో రెండు భిన్నమైన బాడీ లాంగ్వేజ్‌లు, రెండు రకాల మనస్తత్వాలు చూపించే అవకాశం రావడం నటుడిగా ఎంతో సంతృప్తినిచ్చిందన్నాడు. కొంతమంది ఈ సినిమాను ‘ఓజీ’తో పోలుస్తున్నారని వస్తున్న చర్చలపై కూడా వరుణ్ స్పందించాడు. తమ సినిమాకు ‘ఓజీ’తో ఎలాంటి సంబంధం లేదని స్పష్టం చేశాడు. అలాగే ఈ సినిమాలో తనను ఇప్పటివరకు కనిపించని కొత్త శైలిలో దర్శకుడు చూపించారని చెప్పాడు. నిర్మాతలు ఎక్కడా రాజీ పడకుండా సినిమా నిర్మించారని, తమన్ అందించిన సంగీతం సినిమాకుమరోప్రధాన బలంగా నిలుస్తుందని అన్నాడు.

PRINTED ,PUBLISHED ,OWNED BY VARTHAA SAKSHAMU NEWS .Regd no:APTEL/25/A5153, EDITOR :S.RAVI KUMAR, 32-3-1, SPG PALEM, ATMAKURU, KURNOOL ANDHRAPRADESH,-518422.